# ప్రజాజ్యోతి ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

బుధవారం 10 సెప్టెంబర్ 2025 పేజీలు 14




## తెలంగాణ రైజింగ్ కాదు తెలంగాణ ఫాలింగ్ సీతక్కకో న్యాయం,సిర్పూరుకు ఇంకో న్యాయమా?

**మరణించిన ఆదివాసి మహిళ శ్రీదేవి కుటుంబా నికి కలెక్టర్,ఐటిడిఏ పిఓ పరామర్శించరా?**

**సిర్పూర్(టి)ఎమ్మెల్యే హరీష్ బాబు రాజీనామా చేయాలి.**

**బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్**

**సిర్పూర్ టౌన్:సెప్టెంబర్ 9, ప్రజా జ్యోతి న్యూస్::**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) నియోజకవర్గంలోని కాగజ్ నగర్ పట్టణంలో డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పర్యటనలో భాగంగా వారు మాట్లాడుతూ! ముఖ్యమంత్రి తెలంగాణ రైజింగ్ అంటూ ప్రచారంచేసుకుంటున్నారు.కానీ,తెలంగాణ రైజింగ్ కాదు తెలంగాణ ఫాలింగ్ అని బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధా న కార్యదర్శి డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ విమర్శించారు.4 వేల కోట్లతో ఫోర్త్ సిటీకి ఆరు లైన్ల రోడ్డు కోసం,ఆంధ్ర ప్రాంత బిజెపి ఎంపి సిఎం రమేష్ కి కాం ట్రాక్ట్ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభు త్వం,సిర్పూర్(టి) నియో జకవర్గ ఆదివాసి ప్రాంతాల కు కనీసం రెండు కోట్లు ఖర్చు పెట్టి రోడ్లు వేయడం లేదంటూ మండిపడ్డారు.ఇటీవలసిర్పూర్(టి)నియో జకవర్గంలోని కాగజ్నగర్ మండలం చిన్న మాలిని గ్రామానికి చెందిన కొర్రం శ్రీదేవి అనే గర్భిణి మహిళ రోడ్డు సౌకర్యం లేకపోవడం

2 లో



- అస్సలు చిన్న బెండరా లో ఏం జరుగుతోంది?
- కొందరు గ్రామస్తులు చేసిన అంగన్వాడీ మాకొద్దు పిల్లలను తొలం అనేది ఎంతవరకు సమంజసం
- సక్రమంగా డ్యూటీ చేయకపోతే అధికారులు పిర్యాదు చేస్తారా ఆరోపణలతో పరువు తీస్తారా
- చిన్న బెండరా అంగన్వాడీ మాకొద్దు మలుపు కథలో అంతుచిక్కని రహస్యం
- ఇన్వెస్టిగేషన్ ..సంచిక ఒకటి

## గుడ్లు ఇయ్యని పాపానికి తంతంగం నడుస్తుందా!





**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 09 (ప్రజాజ్యోతి):**ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం చిన్న బెండార గ్రామంలో చోటుచేసున్న అంగన్వాడీ మాకొద్దు ఘటన తీవ్రస్థాయిలో మలుపులు తిరుగుతోంది. ఇక్కడ అంగన్వాడీ సెంటర్ అద్దె భవనంలో కొనసాగుతోం దని అంగన్వాడీ టీచర్ ఇగురపు లక్ష్మీ తెలిపారు.కాగ ఆమె ఒక దళిత మహిళ అంగన్వాడీ టీచర్ గా గత ఇరవై సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నారు.అంగన్వాడీ సెంటర్ బిల్డింగ్ లెకపోయినా అద్దె భవనమ్లో పాఠశాల నెట్టు కొస్తున్నారు. తన గ్రామానికి దగ్గరలో ఉన్న చిన్న బెండార గ్రామానికి బదిలీ పై వచ్చారు. అదే ఆమెకు శాపంగా మారింది. గ్రామంలో దళిత అంగన్వాడీ టీచర్ ఏంటని మనం అందరం బిసి అని దళిత ఎందుకని కొందరు ఆమెను బదిలీ పై వచ్చినప్పటి నుంచి అనేక ఇబ్బందులకు గురి

2 లో

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఎప్పటికప్పుడు పూర్తి చేస్తూ ఉండాలి



కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్ జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 9 ,( ప్రజాజ్యోతి ).నిర్మల్ జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఎప్పటికప్పుడు పూర్తి చేస్తూ ఉండాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం రాత్రి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పురోగతిపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ముడి సరుకులు, మ్యాన్ పవర్ అందుబాటులో ఉంచుకోవాలని పేర్కొన్నారు. ఇప్పటివరకు మండలాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి లభించిన అనుమతులు, వివిధ దశల వారిగా నిర్మాణం పూర్తయిన ఇండ్లకు సంబంధించి వివరాలను మండలాల వారిగా సమీక్షించారు. మండల ప్రత్యేక అధికారులు ఎప్పటికప్పుడు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియను పర్యవేక్షించాలని అన్నారు. ఇండ్ల నిర్మాణానికి ఆర్థిక కష్టాలు ఉన్న వారిని గుర్తించి, మహిళా సంఘాల ద్వారా రుణాలు ఇప్పించాలని పేర్కొన్నారు. ఇసుక కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

ఈ సమావేశంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, హౌసింగ్ పిడి రాజేశ్వర్, మండల ప్రత్యేక అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## శిథిలావస్థకు చేరిన బిసి, ఎస్సీ బాలురు సంక్షేమ వసతి గృహం



**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 09 (ప్రజాజ్యోతి):** ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల కేంద్రంలోని బిసి, ఎస్సీ బాలురు సంక్షేమ వసతి గృహం శిథిలావస్థకు చేరుకుంది. దీంతో అందులో ఉంటున్న విద్యార్థులు బిక్కుబిక్కుమంటూ ఉంటున్నారని తల్లిదండ్రులు తల్లడిల్లు తున్నారు. దీనిపై బిసి కి సంబంధించిన వార్డెన్ ను చరవాణిలో హాస్టల్ స్థితిగతులను వివరాలకై ఫోన్లు చేస్తే ఆయన ఫోన్లకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. మంగళవారం ప్రజాజ్యోతి ఆయన నంబరు కు ఫోన్లు చేసిన ఫలితం లేకుండా పోయింది.హాస్టల్ ని షిఫ్ట్ చేస్తున్నామని వార్డెన్ కొంతమందికి ఊరికే చెబుతూ కాలయాపన చేస్తూ పిల్లలను అందులోనే ఉంచుతూ హాస్టల్ పరిస్థితులను

2 లో

# గుడ్లు ఇయ్యని పాపానికి తంతంగం నడుస్తుందా!





మొదటి పేజి తరువాయి

చేస్తున్నారని ఆమె ఆరోపించారు. అద్దె భవనం కాబట్టి కొందరు వారికి ఇష్టం వచ్చిన విదంగా భవనంలో మందు తాగి అక్కడే సీసాలను పగుల గొట్టి, ఇతర వస్తులను ధ్వంసం చేయడం వంటివి చేసే వారు. ఏంటని ప్రశ్నిస్తే తిరిగి వారే నిన్ను సస్పెండ్ చేయిస్తాము మేము అంతా బిసి వాళ్ళం నువ్వు ఒక్క దానివే ఏం చేస్తావు. ఊరు పటేల్ తలచుకుంటే ఊరు వాళ్ళంతా నా వైపే ఉంటారు. లేదంటే ఊరు నుంచి వెలివేసి ఐదు వేల నుండి జరిణామా విధిస్తారని గ్రామస్తులు భయపడుతున్నారు. ఇదే అదునుగా చేసుకున్న అక్కడి పటేల్ కొందరిని ఆకట్టుకునే తాను చెప్పినట్లు వినకపోతే ఆరోపణలు చేస్తూ ఈ అంగన్వాడీ మాకొద్దు రావడం లేదు ఇయ్యడం లేదంటూ వచ్చిన పిల్లలను లాక్కెళ్లి పోవడం రానివ్వకుండా చేయడం పిల్లలను పంపిన వారిని ఊరి నుంచి వెలివేయడం వంటివి గుప్పుచప్పుడుగా చేయడంతో పటేల్ అన్నదే తీర్పు తాను చేసిందే వేదం న్యాయం రాజ్యాంగ విరుద్ధం అయిన ఒక దళిత మహిళలను వద్దంటూ విధులకు.కూడి గుడ్లు ఇయ్యనందుకు ఆరోపణలు కక్షసాధింపు చర్యగా ఎలాగైనా బదిలీ చేద్దామని బిసి అంగన్వాడీ టీచర్ కావాలని, బిసి ఆయా కావాలని వారి అనుకున్న లక్ష్యాన్ని సాధించ డానికి దళిత అంగన్వాడీ టీచర్ ను కొందరు ఆరోపణలతో అవమానించడం తనను వేదనకు గురి చేస్తున్నారని అంగన్వాడీ టీచర్ లక్ష్మి ఆవేదన వ్యక్తం చేసింది. దీనిపై ఉన్నతాధికారులు స్పందించి విచారించి దళిత అంగన్వాడీ టీచర్ కు న్యాయం చేయాలని కోరారు. ఇక్కడ కనీసం ఆయా కూడా లేకపోవడంతో అంగన్వాడీ టీచర్ నే ఆయా, టీచర్ దళిత మాదిగ జాతికి చెందినది వండిపెడితే మన పిల్లలు తినాలా అంటూ పటేల్ ఊగి పోయారు. దీనిపై ఓ సమావేశం ఏర్పాటు చేసి అందరితో కొందరు ఏకమై మీడియాలో, సోషల్ మీడియాలో తనపై మనం ఇలా అలా లేదని చెబితే ఆమెను ఇక్కడ నుంచి అధికారులు బదిలీ చేస్తారని కంకణం కట్టుకున్నారు. ప్లానింగ్ పన్నగాలు పన్నారు. భీమ్ రావు,రమేష్,జయరామ్, మోతిరావు, శేఖర్,శ్యాంరావ్, తులాసిరామ్.ఈ గ్రామస్తులు తనను వెతిరే కిస్తున్నట్లు అంగన్వాడీ టీచర్ లక్ష్మీ ఆరోపించారు.విల్లు మిగతా వాళ్ళను రెచ్చగొట్టి తనపై ఆరోపణలు బదిలీ చేయాలని చూస్తున్నారని కన్నీటి పర్యంతం అయ్యారు. పాఠశాల భవనం మంజూరు ఐనప్పటికి వాళ్ళు స్థలాన్ని ఇవ్వకుండా బిసి టీచర్ వచ్చే వరకు ఇయ్యొద్దని చేస్తున్నారని ఆరోపించారు.

**నేటికీ పోనీ కుల వివక్ష**

**ఆ ఏడుగురి పై చర్యలు తీసుకోవాలి**

**ఆరోపణలతో పరువు తీశారు**

**ఊరు పటేల్ ఏ ప్రధాన సూత్రాధారుడు**

చిన్న బెండర గ్రామంలో దళిత అంగన్వాడీ టీచర్ ను. మానసికంగా హింసిస్తున్న అదే గ్రామానికి చెందిన గ్రామ పటేల్. వయస్సులో చిన్న వాడు అనుభవం లేదు. ఆలోచన అంతకంటే లేదు లక్కీ డ్రా మాదిరిగా ఎన్నిక. చిట్టీలు వేస్తారు గ్రామంలో అందరు కలసి ఎవరి పేరు చిట్టి లో ఎలితే వారు.డబ్బులు కడితే వారే గ్రామ పటేల్. ఇక పోతే. పటేల్ చెప్పినట్టు వినక పోతే. గ్రామం నుండి వెలివేస్తారు. మళ్ళీ గ్రామంలో రావాలన్న వారి కులంలో కలవాలి. గ్రామంలో ఏ కార్యక్రమనికి రావల్లన్న. డబ్బులు కట్టాలి. పటేల్ కి. ఇది . ఈ గ్రామంలోని రూల్స్ నియమాలు. అంగన్వాడీ టీచర్ దళితురాలు. ఆయా లేదు. ఒక దళితురాలు వండిన వంట మన పిల్లలకు తినిపిస్తార. అంటూ గ్రామ పటేల్. ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాడు. అంటూ అంగన్వాడీ టీచర్. ఇగురపు లక్ష్మి. మీడియా ముందు. కన్నీరు మున్నిరయ్యరు. టీచర్ మీడియా మిత్రులకు తన గోడు విల పిస్తుంటే. వారికల్ల లో నీళ్లు వచ్చాయి. చిన్న పెద్ద ఎవరు కూడా. అంగన్వాడీ కేంద్రం వద్ద కనిపించకూడదు. ఇదే న హామీ అంటూ. గ్రామ పటేల్.సినిమాలో తరహా. రెచ్చి పోతున్నాడు. అంగన్వాడీ కేంద్రం లోకి పిల్లలను. రానివ్వకుండా. వారి భవిషత్తు తో ఆడుకుంటున్న. చిన్న బెండర గ్రామ పటేల్ పై. చట్టపరమైన చెర్యలు. పై అధికారిక యంత్రంగం. వెంటనే తీసుకొని. తనకు న్యాయం చేయాలనీ అంగన్వాడీ. టీచర్ లక్ష్మి. వేడుకుంటున్నా అంటూ. మీడియా మిత్రులకు. తెలియ పరచ్చారు.మరో ప్రజాజ్యోతి సంచికలో చిన్న బెండరా దళిత అంగన్వాడీ టీచర్ మలుపు కథ పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

# తెలంగాణ రైజింగ్ కాదు తెలంగాణ ఫాలింగ్ సీతక్కకో న్యాయం,సిర్పూరుకు ఇంకో న్యాయమా?



వల్ల అధిక రక్త స్రావం జరిగి బాబుకు జన్మనిచ్చిన అనంతరం మరణించింది ఈ రోజు ఆ కుటుంబాన్ని పరామర్శించిన ప్రవీణ్ కుమార్,రోడ్డు సౌకర్యం కల్పించకపోవడంపై ప్రభుత్వాన్ని తప్పుబట్టారు స్వేరోస్ ఫౌండేషన్ నుండి ఆ పుట్టిన బిడ్డ పేరు మీద చదివుకున్నంత కాలం నెల కు 2500 రూ అందిస్తామ ని హామీ ఇచ్చారు.ఆ బిడ్డ తల్లి మరణానికి ప్రభుత్వ మే బాధ్యత వహించాల న్నారు,రోడ్డు సౌకర్యం ఉంటే,అంబులెన్స్ వస్తే ఆ మహిళ చనిపోయేది కాదన్నారు.పాడైపోయిన రోడ్డును ఆయన పరిశీ లించారు.సిర్పూర్(టి) కాన్స్టెన్సీ రాష్ట్రంలోనే మొట్టమొదటి నియోజక వర్గం,చిన్న మాలిని రాష్ట్రం లోనే మొదటి ఓటరు ఉం డే గ్రామం చిన్నమాలిని కానీ ఈ గ్రామంలోనే రోడ్డు సౌకర్యంలేకపోవడంఅత్యం తదయనీయమన్నారు.అవసరం లేకపోయినా ఫోర్త్ సిటీకి రోడ్లు వేసే ప్రభుత్వం ఆదివాసుల ప్రాణాలను కాపాడడానికి రోడ్లు వేయ దా అంటూ? ప్రశ్నించారు. అటవీ అధికారుల అనుమ తి అంటూ సాకులు చెప్పే ప్రభుత్వం ములుగు నియో జకవర్గంలోని అటవీ ప్రాం తంలో రోడ్డు వేయడానికి ఎలా అనుమతులు వస్తు న్నాయని ప్రశ్నించారు. ములుగులో ఊరూరా రోడ్డు వేస్తున్నారు కానీ సిర్పూర్(టి) నియోజక వర్గంలో లో ఎందుకు ఆటంకాలు సృష్టిస్తున్నా రంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క సిర్పూ ర్ (టి)రోడ్ల గురించి ఎందు కుపట్టించుకోవడంలేదంటూ అసహనం వ్యక్తం చేశారు.ప్రభుత్వం సీతక్క కు ఒక న్యాయం,సిర్పూర్ కుఇంకో న్యాయం చూప డం అన్యాయమన్నారు.

కాగజ్ నగర్ రూరల్ మం డలంలో సుమారు 5వేల మంది అటవీ ప్రాంతంలో నివసిస్తున్నారని,వారికి ప్రభుత్వం కనీసం సౌకర్యా లు కల్పించడం లేదన్నారు.స్థానిక జిల్లా కలెక్టర్ మరి యు ఐటిడిఏ పిఓ శ్రీదేవి చనిపోతే ఎందుకు పరామ ర్శిచలేదని,ఆదివాసీ మహి ళ కాబట్టి చనిపోయినా పట్టించుకోరా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వృత్తి చేసే వ్యక్తి అయినా ప్రజల ఆరోగ్యం గురించి పట్టించుకోవడం లేదన్నా రు. ప్రభుత్వం నుండి ప్రజలకు అందే ఉచిత వైద్యం ప్రజలకు అందకుం డా అడ్డుపడుతున్నారని తెలిపారు.స్థానిక ఎమ్మెల్యే రోడ్డు వేయడం గురించి ఎందుకు పట్టించుకోవడం లేదని నిలదీశారు.అందుకే ఈ ఎమ్మెల్యే హరీష్ బాబు వెంటనే రాజీనామా చేయా లని డిమాండ్ చేశారు. గతంలో ఆదివాసీ ఓట్లతో గెలిచిన కోనప్ప,ఈ ఆది వాసీ ప్రజలను వాడుకొని కలప వ్యాపారం చేసుకుని దోచుకున్నారు కానీ ప్రజల కు ఎలాంటి సహాయం అం దిచలేదని గుర్తు చేశారు.

స్థానిక ఎంపి ఆదివాసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి అయినప్ప టికి కనీసం ఎంపి ఫండ్స్ తో రోడ్డు కూడావేయించలేకపోతున్నారని విమర్శించారు.ఈ ప్రాంత ప్రజలకు బిజెపి,కాంగ్రెస్ పార్టీలతో న్యాయం జరగదని,కేవలం బిఆర్ఎస్ ప్రభుత్వం తోనే అభివృద్ధి జరుగుతుంద న్నారు.రాబోయే ఎన్నికల్లో మళ్లీ కేసిఆర్ ముఖ్యమంత్రి అవుతారని,ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే రోడ్డు వైద్యం,విద్య వంటి అన్ని సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.ఈ సంద ర్భంగా చిన్నమాలిని గ్రామ స్థులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమం లో నియోజకవర్గ నాయకులు లెండుగురె శ్యాం రావుకొంగ సత్యనారాయణ,చాంద్ ,సిర్పూర్(టి)మండల కన్వీ నర్ అస్లాం బిన్ అబ్దుల్లా, పనస లక్ష్మణ్, అహ్మద్, దీపక్ దేవిదాస్, సల్మాన్ వాసు,పోచం,సారయ్య, గ్రామస్థులు బొజ్జు పటేల్ పాల్గొన్నారు.

# శిథిలావస్థకు చేరిన బిసి, ఎస్సీ బాలురు సంక్షేమ వసతి గృహం

- మొదటి పేజి తరువాయి

ఉన్నతాధికారులకు చేరవేయడంలో సైతం నిర్లక్ష్యంగా ఉన్నారా అనేది తెలుయాల్సి ఉంది. 1985 లో ప్రారంభించిన భవనం ప్రస్తుతం అది కూలడానికి సిద్ధంగా ఉందని స్థానికులు చెబుతున్నారు. అయినా ఈ భవనంలో విద్యార్థులకు వసతి కల్పిస్తున్నారు.అంటే గమనార్హం. బీసీ హాస్టల్ నిర్వహణకు ప్రత్యేకించి భవనం ఉన్నప్పటికీ అది శిథిలం కావడంతో ఎస్సీ భవనంలో కొనసాగిస్తున్నారు. మరుగుదొడ్లు అధ్వానంగా ఉన్నట్లు తెలుస్తోంది.ఇది అక్కడి విద్యార్థులను చెప్పకుండా వార్డెన్ భయపెడుతున్నట్లు సమాచారం. ఈ పరిస్థితి కొన్నేళ్లుగా

ఉన్నప్పటికీ కొత్త భవన నిర్మాణానికి ప్రభుత్వం నుంచి ఎలాంటి నిధులు మంజూరు కావడం లేదు.భవనం వర్షాలకు ఊరుస్తుండటంతో స్లాబ్ పై అప్పట్లో బేరింగ్ కోట్ వేశారు. అది కాస్తా కిందికి వంగి లోపలి నుంచిపై పెచ్చులూడుతోందన్నారు.దీనిపై కనీసం మీడియా కు వివరాలు హాస్టల్ భవనం స్థితిగతులను చెప్పడానికి ఆయనకు తీరిక లేకుండా ఉన్నారా అనేది వెలుగులో కి రావాల్సి ఉంది మంగళవారం హాస్టల్ భవనము మీడియా పాత్రికేయులు వెళ్తే తాళం వేసి ఉండే... తినడానికి ఏదైనా పని మీద వెళ్ళాడేమో అని ఆయన ఫోన్ నంబర్ కనుక్కోని ఫోన్లు చేసిన చివరికి ఆ శిథిలావస్థకు చేరిన భవనం, విద్యార్థుల ఉంటున్న వివరాలు ఇచ్చే వారు దిక్కు లేకుండా మారింది.. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

## ఉచిత శిక్షణతో ఉపాధి అవకాశాలు..



**మందమర్రి , సెప్టెంబర్ 09 (ప్రజాజ్యోతి):**ఏరియాలో సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో వివిధ కోర్సులలో వృత్తి శిక్షణను పొందిన 344 మంది మహిళలకు మంగళవారం అధికారులు రాత పరీక్షలు నిర్వహించారు. ఏరియా ఎస్.ఓ టు జి.ఎం విజయ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యాంసుందర్ అధ్యక్షతన సి.ఈ.ఆర్ క్లబ్ కేంద్రంగా మంగళవారం ఉదయం పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ ప్రసాద్ మాట్లాడుతూ టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్, బ్యూటీషియన్, మగ్గం వర్క్ కోర్సులకు పరీక్షలను నిర్వహించినట్లు తెలిపారు. సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో శిక్షణను పూర్తి చేసుకున్న మహిళలు అనంతరం స్వయం ఉపాధిని పొందాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పి.ఓ శంకర్, రీజినల్ ఆఫీసర్ (ఖాది %ఉ% విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డ్) జె. అనసూయ, సేవా సమితి కోఆర్డినేటర్ (హైదరాబాద్) శివకుమార్, మంద మర్రి సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## మస్కాపూర్ హైస్కూల్ కాళోజీ జయంతి ఉత్సవం



**ఖానాపూర్ రూరల్ సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి )** మస్కాపూర్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ప్రజా కవి కాళోజీ నారాయణ రావు 111వ జన్మదినాన్ని పురస్కరించుకొని తెలుగు భాష దినోత్సవం జరిపారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి ప్రధానోపాధ్యాయులు బోనగిరి నరేందర్ రావు పూలమాల వేసి నివాళులు అర్పించారు. తెలంగాణ ఉద్యమకారుల్లో ఒకరైన కాళోజీ ప్రజలతో మమేకమై వాడుక భాషకు ఇచ్చిన ప్రాధాన్యత ను గుర్తుకు చేసారు. కాళోజీ స్పూర్తితో మాతృభాషకు సముచిత స్థానం కల్పించాలని వక్తలు కోరారు. వ్యాసరచన, ఉపన్యాస పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో కుర్ర శేఖర్, వెన్నం అంజయ్య, తొంటి శంకర్, షేక్ ఇమ్రాన్,బాదోల్ల రవికుమార్,రాపర్తి కిషన్ ప్రసాద్, విజయ్ కుమార్, జోగ్దండ్ లక్ష్మణ్ రావు, దొమ్మాట శోభారాణి,నామాల సురేష్,వినోద్రాజ్, రాజ శ్రీనివాస్,పుప్పాల స్వప్న,గంగాధర్,సృజన, ఝాన్సీరాణి, ప్రకాష్,రమేష్ తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు

## ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు విడుదల

ఫలించిన ఎమ్మెల్యే పాయల్ కృషి



**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 9, (ప్రజా జ్యోతి)** ఎట్టకేలకు ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు విడుదల చేశారు.
ఆదిలాబాద్ నియోజకవర్గం లోని షెడ్యూల్డ్ కులాల వారి కోసం ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల విడుదలకు ఎమ్మెల్యే పాయల శంకర్ చేసిన కృషి ఫలించింది. ఆదిలాబాద్ నియోజకవర్గం లోని షెడ్యూల్డ్ కులాల వారి అభివృద్ధి పనుల కోసం 2024- 25 గాను రూ. 13.78 కోట్ల నిధులు విడుదల చేసేందుకు ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఎం తో కృషి చేయడం పట్ల షెడ్యూ ల్డ్ కులాల వారు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# మంత్రి జూపల్లి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 9 ,( ప్రజాజ్యోతి ).**జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు బుధవారం నిర్మల్ జిల్లాలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా నిర్మల్ గ్రామీణ మండలం కొండాపూర్ సమీపంలోని చంద్రశేఖర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించే కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మంగళవారం పరిశీలించారు.



ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసే స్టాళ్లు, నూతన రేషన్ కార్డుల పంపిణీ, పలు పథకాల కింద ధ్రువీకరణ పత్రాల పంపిణీకి సంబంధించి, ఏర్పాట్లను ఆమె సమీక్షించారు. అదేవిధంగా స్టాల్స్, సీటింగ్, స్టేజ్, పార్కింగ్ వంటి అంశాలను పరిశీలించి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమం విజయవంతంగా సాగేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, నిర్దేశిత సమయానికి అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.
ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, జెడ్పీ సీఈవో గోవింద్, డిఆర్డిఓ విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, తహసీల్దార్లు రాజు, సంతోష్ తదితర అధికారులు పాల్గొన్నారు.









# సేవకు నిలువెత్తు నిదర్శనం






- సామాజిక కార్యకర్త సేవకుడు చట్ల ఉమేష్
- ప్రజా సేవకుడే నాయకుడు
- ప్రజా సమస్యల పట్ల స్పృహ
- బోథ్ యువత

**బోథ్, సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి)**బోథ్ మండల కేంద్రంలోని గణేశ్ ల శోభాయాత్ర నిర్వహించే మార్గం అధ్వానంగా గుంతల మయంగా మారి తయారైంది. దీంతో ఈ విషయాన్ని యువత సామాజిక కార్యకర్త సేవకుడు చట్లఉమేష్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఆయన సోమవారం జోరుగా వర్షం కురుస్తున్నా, లెక్కచేయకుండా గుంతలను పూడ్చి మైదానంగా మార్చి శోభయాత్రకు మార్గాన్ని ఎటువంటి ఇబ్బందులు కలవకూడదని ఉద్దేశంతో సజావుగా సాగేలా సుగమం చేయించాడు. ఈ సందర్భంగా యువత ఉమేష్ సేవలను కొనియాడుతూ కేవలం రోడ్ల పనికాదు ఊరి పట్ల ఉన్న నిజమైన ప్రేమకు ప్రతీక అని సేవలను కొనియాడారు. ముఖ్యంగా శోభాయాత్ర సమయంలో దగ్గరుండి ఎటువంటి ఇబ్బందులు లేకుండా తన వంతుగా కృషి చేశారని ప్రశంసించారు. అలాగే ఆయన సేవలు జనంహృదయాల్లో ఎప్పటికీ నిలిచి ఉంటాయని తెలిపారు. అంతేకాకుండా ప్రజల సమస్యల పట్ల స్పృహ ప్రజా సేవకుడే నాయకుడుగా నిలిచిపోతారని పేర్కొన్నారు.

# ప్రజా హృదయాలలో నిలిచిన మహాకవి కాళోజి



- అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్.
- నిర్మల్ కలెక్టరేట్‌లో ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలు

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 9 ,( ప్రజాజ్యోతి ).**నిర్మల్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో మంగళవారం ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ హాజరై కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సాధారణ ప్రజల హృదయాలకు హత్తుకునేలా, తెలంగాణ యాసలో కవితలు రాసి ప్రజలను చైతన్యపరిచిన మహనీయుడు కాళోజీ అని కొనియాడారు. ఆయన కృషికి గుర్తింపుగా ప్రభుత్వం పద్మ విభూషణ్ అవార్డు అందజేసిందని గుర్తుచేశారు. కాళోజీ పుట్టినరోజుని తెలంగాణ భాషా దినోత్సవంగా జరుపుకోవడం గర్వకారణమని పేర్కొన్నారు. ప్రభుత్వం మహనీయుల జయంతి, వర్ధంతులను అధికారికంగా



నిర్వహించడం ద్వారా భావితరాలకు వారి గొప్పతనం చేరువవుతుందని అదనపు కలెక్టర్ వివరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు నరసింహారెడ్డి, రమణ, శ్రీకాంత్ రెడ్డి, మోహన్ సింగ్, ఉద్యోగులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





# ఈ నెల 13న జాతీయ లోక్ అదాలత్

- జాతీయ లోక్ అదాలత్ ద్వారా ప్రజలకు తక్షణ న్యాయం



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 9 ,( ప్రజాజ్యోతి ).**ఈ నెల 13న జాతీయ లోక్ అదాలత్ జిల్లా వ్యాప్తంగా నిర్వహించబడనుంది. ఈ సందర్భంగా కక్షిదారులు కోర్టు పరిధిలో ఉన్న వివిధ కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకునే అవకాశం ఉందని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల పేర్కొన్నారు.

చాలా మంది ప్రజల న్యాయ సంబంధిత సమస్యలను త్వరితగతిన , తక్కువ ఖర్చుతో పరిష్కరించడానికి భారత ప్రభుత్వం నిర్వహిస్తున్న జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగపరచుకోవాలని ఎస్పీ తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతు ఈనెల 13న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలియ జేశారు.ఇందులో చిన్న చిన్న కేసులు, ట్రాఫిక్ చలానాలు, మైనర్ క్రిమినల్ కేసులు , సివిల్ డిస్ప్యూట్లు వంటి వివాదాలు లోక్ అదాలత్ ద్వారా సులభంగా పరిష్కారం పొందవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, న్యాయ స్థానాల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను తక్కువ సమయంలో ముగించుకోవచ్చని ఎస్పీ తెలిపారు అంతేకాకుండా, ఇది ఒక శాంతియుత పరిష్కార విధానం కావున, ఇరు పక్షాలు పరస్పర అంగీకారంతో సమస్యలు పరిష్కరించుకునే అవకాశం దీనిలో ఉందని అన్నారు. కోర్టులో గల కేసులలో త్వరగా పరిష్కారం చేసుకుని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల తెలియచేశారు.

# మంత్రి పర్యటనను విజయవంతం చేద్దాం

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి**



**లోకేశ్వరం సెప్టెంబర్ 9( ప్రజా జ్యోతి )** గత వారం రోజుల క్రితం అధిక వర్షాలు కురిసీ పంటలు నష్టపోయిన పంట పొలాలను పరిశీలించేందుకు జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు బుధవారం వస్తున్నట్లు ఆయన ఒక ప్రకటన తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదోల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బోస్లే నారాయణ రావు పటేల్ పిలుపుమేరకు నియోజకవర్గంలోని ఆయా మండలాలలో నష్టపోయిన సోయా పత్తి వరి తదితర పంటలను పరిశీలించేందుకు మంత్రి తో పాటు సీనియర్ నాయకులు సముద్రాల వేణుగోపాల చారి కూడా వస్తున్నట్లు ఆయన తెలిపారు బాసర పుణ్యక్షేత్రం మాస్టర్ ప్లాన్ నివేదికను అందజేసేందుకు పుణ్యక్షేత్రం సందర్శిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమానికి మండలంలోని మాజీ ఎంపీటీసీలు సర్పంచులు పిఎస్‌పి చైర్మన్ కార్యకర్తలు సకాలంలో హాజరుకావాలని ఆయన కోరారు

## గిరిజన భవన ధ్వంసం

# వారిపై చర్యలు తీసుకోవాలి



**ఖానాపూర్ సెప్టెంబర్ 9(ప్రజా జ్యోతి)**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని కొమురం భీం చౌరస్తాలోని 110 ఎకరాల ప్రభుత్వ స్థలంలో మించి ఉన్న గిరిజన భవనం లోకి చొరబడి గత కొద్ది రోజుల క్రితం విద్యుత్ బోర్డ్ లను ధ్వంసం చేసి ఫ్యాన్లను ఎత్తుకెళ్లిన నిందితులను గుర్తించి చర్యలు తీసుకోవాలని రాజ్ గోండ్ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆత్రం రాజేశ్వర్, ఆత్రం భీమ్రావు, జిల్లా నాయకులు మర్సకోల బీంరావు లు డిమాండ్ చేశారు. సంబంధిత అధికారులు పోలీసులు బాధ్యులపై వెంటనే చర్యలు తీసుకోవడంతోపాటు గిరిజన భవనం వద్ద నిరంతరం పర్యవేక్షణ సిబ్బందిని ఉంచాలన్నారు. రాత్రి వేళలో పోలీసుల పెట్రోలింగ్ ఉండేలా దృష్ట్యాదించాలని కోరారు. భవనం పరిసరాల్లో పిచ్చి మొక్కలు, చెత్తాచెదారంతో మందుబాబులకు అడ్డాగా మారిందని అన్నారు. భవనం పరిసరాల్లో రాత్రి పగలు లేకుండా మద్యం తాగుతూ అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ధ్వంసమైన బోర్డులను వెంటనే ఏర్పాటు చేయించి, ఫ్యాన్లను సైతం బిగించాలని కోరారు. లేనియెడల తమ సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. అయితే ఈ భవనాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత గిరిజన నాయకులపై కూడా ఉందని పట్టణవాసులు వ్యాఖ్యానించారు ఈ భవనంలో తరచూ సమావేశాలు సభలు చేసుకుని తమ ఆధీనంలో ఉంచుకోవాలని కోరుతున్నారు

# పోగొట్టుకున్న పాస్ పోర్ట్ ను అందించిన ఆర్టీసీ కంట్రోలర్



**ఇచ్చోడ, సెప్టెంబర్ 9,( ప్రజా జ్యోతి)**ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల పరిధిలోని తలమద్రి గ్రామానికి చెందిన అక్కపెల్లి ద యాసాగర్ అనే యువకుడు ప్రయాణం లో పాస్ పోర్ట్ పోగొ ట్టుకోగా ఆర్టీసీ డ్రైవర్ నాగేష్, ఇచ్చోడ బస్టాండ్ కంట్రోలర్ కిషన్ లు వివరాలు సేకరించి మంగళవారం బాదిత యువ కునికి పాస్ పోర్ట్ కంట్రోలర్ చే తుల మీదుగా అందించారు. అత్యంత విలువైన పాస్పోర్టు ను అందించినందుకు .. ఆర్టీసీ కి ఆ బాధిత యువకుడు ధన్య వాదాలు తెలిపారు.

# ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించు కన్న ఆ దిలాబాద్ ఎంపీ





**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 9, (ప్రజా జ్యోతి)**ఉప రాష్ట్రపతి ఎన్నికల సంద ర్భంగా ఢిల్లి లో ఆదిలాబాద్ ఎంపి గొడం నగేష్ మంగళవా రం తన ఓటు హక్కు వినియో గించు కున్నారు. రాష్ట్ర ఎం.పీ లతో కలసి ఓటు వేయడానికి %ు% వరుసలో నిల్చొని కేంద్రంలో కి వెళ్లి ఓటు వేశారు.

## పేద కుటుంబానికి అండగా నిలిచిన గ్రామ యువత



**ఇచ్చోడ, సెప్టెంబర్ 9, (ప్రజా జ్యోతి)**ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలంలోని ఆడేగామ (కె) గ్రామానికి చెందిన ఓ పేద కు టుంబానికి చెందిన యువకు డు అనారోగ్యంతో గత నెల26 న మృతి చెందాడు. ఆ కుటుం బానికి, అడేగం( కె)గ్రామ యు వజన సంఘం యువకులు అండగా నిలిచారు. నిరు పేద కుటుంబం అయినందు వల్ల ఆ కుటుంబంను ఆదుకో వడానికి ముందుకు వచ్చారు. గ్రామ యువజన సంఘం ఆధ్వర్యం లో గ్రామస్తులు బైరి విలాస్ కు టుంబ ధీన గాథ గురించి వివ రించారు. అనంతరంఅడేగామ (కె) గ్రామస్తులు, పెద్దలు యు వకులు, బైరివిలాస్ కు టుంబా నికి అండగా నిలవాలని నిర్ణ యించారు. అందరూ కలిసి త లాకొన్ని 60, 633 రూ పాయ లు జమ చేసి అందజేశారు. ముసు ముందు కూడా ఆ కుటుంబానికి ఏవైనా ఇబ్బందు లు ఉన్నా తాము అండగా ఉం టామని గ్రామస్తులు తెలిపి మ రింత ధైర్యాన్ని అందించారు. తమ గ్రామంలో ఎవరి కి ఏ కష్టం వచ్చినా, కలిసి కట్టుగా అండగా ఉంటామని తెలిపా రు.

# ఆసరా పించన్, వికలాంగుల పెన్షన్ లు తక్షణమే పెంచాలి






**గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి**

**ఎమ్మెస్ ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సింగర్ కార్తీక్**

**అదిలాబాద్ కలెక్టర్ ను ముట్ట డించిన ఎమ్మార్పీఎస్ నేతలు**

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 9, (ప్రజా జ్యోతి)**గత ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలకు, అధి కారంలో ఉన్న ఆ పార్టీ తక్షణ మే ఆ హామీలను నెరవేర్చాల ని, ఆసరా, వికలాంగుల పెన్షన్ లను తక్షణమే పెంచాలని ఎ మ్మార్పీఎస్ నాయకులు డి మాండ్ చేశారు. వృద్ధులు, విక లాంగులు, వితంతువుల పెన్ష న్లు పెంచాలని డిమాండ్ చే స్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టు కోవాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆదిలాబాద్ కలెక్ట రేట్ ను సోమవారం ముట్టడిం చారు. కలేక్టరేట్ ఎదుట బైఠా యించి పెద్ద ఎత్తున కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ని నాదాలు చేశారు. ఈ సందర్భం గా సందే కార్తిక్ మాదిగ ఎం ఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అ ధ్యక్షులు,ఆదిలాబాద్ జిల్లా ఇం చార్జి ఈ కార్యక్రమానికి నాయ కత్వం వహించారు. సోమ వారం విహెచ్ పి ఎస్, వికలాం గుల హక్కుల పోరాట సమితి, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగ,కల్లేపల్లి ప్రేమ్ రాజ్ ఆధ్వర్యంలో ఆది లాబాద్ జిల్లా కలెక్టరేట్ నుము ట్టడించారు. తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికా రంలోకి వచ్చిన వెంటనే వృద్ధు ల, వితంతువుల, వికలాంగు ల, ఒంటరి మహిళల, చేనేత, బీడీ కార్మికుల పెన్షన్ లను, 20 16ల ను నాలుగువేల రూ పా యలు, వికలాంగుల పెన్షన్ 40 00 నుండి 6000 రూపా య లు చేస్తామని, మంచానికే పరి మితమై కండరాల క్షీణత తో బాధపడుతున్న వారికి 15వేల రూపాయలు ఇస్తామని చె ప్పి న సర్కారు అధికారంలోకి రా గానే వారిని మోసం చేసిందని సందే కార్తీక్ మాదిగ ఆరోపిం చారు. పక్క రాష్ట్రంలో ఉన్న చంద్రబాబునాయుడు ప్రభు త్వం హామీ ఇచ్చినట్లు గానే 4000, 6000,15000వేల రూ పాయలు పెన్షన్ ఇస్తుందని, కా నీ రేవంత్ రెడ్డి మాత్రం ఆడ వా రికి అందాల పోటీల మీద వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తు న్నారని అన్నారు. అదే విధం గా కాళేశ్వరం కమిషన్ పేరు మీద కోట్ల రూపాయలు విచార ణ పేరు మీద వృధా చేస్తున్నా రు తప్పితే పెన్షన్ల మీద ఆధార పడి జీవిస్తున్న టువంటి వారికి మాత్రం న్యాయం చేయ ట్లేదని ఆరోపించారు.పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభు త్వంతో ప్రత్యక్ష యుద్ధానికి ది గుతామని, ఈనెల 12వ తారీ ఖున మరొకసారి అన్ని మండ ల ఎమ్మార్వో ఆఫీస్ ల ముం దు ధర్నాలు చేస్తామని, త్వర లో జాతీయ రహ దారుల ది గ్బంధం చేస్తామని హెచ్చరించా రు. పెంచుతామని హామీ ఇచ్చి పెన్షన్లను పెంచక పోతే ఉద్య మం తీవ్రరూపం దాలుస్తుం దని, జరిగేటువంటి పరి ణా మాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హె చ్చరించారు. కలెక్టర్ కార్యా ల యం ముట్టడి అనంతరం డి ఆర్డిఏ పిడి, ఐసిడిఎస్ పిడి కి వినతి పత్రాలు ఇవ్వడం జరి గింది.ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్య క్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగ, విహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు కలెపల్లి ప్రేమ్ రాజు మాదిగ, సీనియర్ నాయకులు షేక్ మైబూబ్ ఖాన్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పులేటి శ్రీను బరుకుంట సుభాష్, ఇండ్ల ఎల్లన్న, కారెం రవి, అనేపాగ అశోక్ పుల్లూరి రాజన్న అశోక్ చాదర్, దాసరి అశోక్, అలాలి ఆడేళ్లు తాళ్లపల్లి పోచన్న, జామిలే నాందేవ్, పల్లవి, గం గమ్మ, కనక క్రిషన్, షేక్ మొ యినుద్దీన్, పెన్షన్ దారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# గిరిజనాభివృద్ధి శాఖ ద్వారా రోడ్ల నిర్మాణానికి నిధుల మం జూరు

## ఎమ్మెల్యే పవార్ రామారావ్ పటేల్





**ఆదిలాబాద్ బ్యూరో,సెప్టెం బర్ 9, (ప్రజా జ్యోతి)**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ముధోల్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు గిరిజ నా భి వృద్ధిశాఖ ద్వారా 12.50 కో ట్లు మంజూరు అయినట్లు ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ తెలిపారు. మంజూరు అయిన ఈ నిధులతో గిరిజన అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ప నులు చేపడుతున్నట్లు తెలి పారు. 17 కిలోమీటర్ల రోడ్ల ని ర్మాణానికి 12 కోట్ల 50 లక్షల రూపాయల నిధులు మంజూ రైనట్లు ఎమ్మెల్యే పవార్ రామారావ్ పటేల్ తెలియజేశారు. జి. వో. నెం. 240 ప్రకారం ప్రభు త్వం ఈ నిధులను విడుదల చేసిందన్నారు.తరోడా తండా టూ తరోడా టూ ఎడ్ బిడ్ తం డా వరకు 10 కిలోమీటర్ల రోడ్ నిర్మాణానికి 5 కోట్ల 80 లక్షల రూపాయలు, రువ్వి తండా టూ ముధోల్ ఎన్. హెచ్. 161 వరకు 7.50 కిలోమీటర్ల రోడ్ నిర్మాణానికి 6కోట్ల 70 లక్షల రూపాయల నిధులు మంజూరై నట్లు చెప్పారు. త్వరలో పను లు ప్రారంభం అవుతాయని,ఈ నిధులు మంజూరు చేసిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు చెప్పా రు.

# తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షు లుగా పెందోర్ ప్రభాకర్ ఎన్నిక





**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 9, (ప్రజా జ్యోతి)**ప్రముఖ న్యాయవాది, ఉట్నూ ర్ నివాసి పెందూర్ ప్రభాకర్ ఆ దివాసి హక్కుల పోరాట సమి తి (తుడుందెబ్బ) రాష్ట్ర ఉపా ధ్యక్షుడు గా ఎన్నికయ్యారు. ఆ దిలాబాద్ జిల్లా ఉట్నూర్ మం డల కేంద్రంలోని గిరిజన భవ నం లో ఆదివాసీ హక్కుల పోరాట సమితి (తుడుందెబ్బ) రాష్ట్ర కమిటీ అత్యవసర స మావేశం ఏర్పాటు చేశారు. రాష్ట్ర నాయకులు గోడం గనే ష్, కుడ్మేత తిరుపతి, కోడప న గేష్ అధ్యక్షతన ఎన్నికలు ని ర్వహించారు. ఇందులో ఆది వాసి హక్కుల కోసం అస్థిత్వం కై పోరాటానికి ఆదివాసుల కే సులు వాదిస్తూ తుడుందెబ్బ రాష్ట్ర పాధ్యక్షులుగా ఎన్నికైన పెందోర్ ప్రభాకర్ అడ్వేకేట్ ను ఉట్నూర్ ఆదివాసీ గిరిజన భ వనంలో తుడుందెబ్బ నాయ కులు తుడుందెబ్బ కండువా కప్పి తుడుందెబ్బ లోకి ఆహ్వా నించారు. అనంతరం ఆదివాసీ హక్కుల కోసం పోరాటాలు చే యవల్సి ఉంటదని తుడుందె బ్బ నాయకులు అన్నారు.ఈ కార్యక్రమంలో గోడం గణేష్ తుడుందెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్,కొడప నగేష్ తుడుం దెబ్బ రాష్ట్ర ప్రచార కార్యదర్శి,
కుడ్మేత తిరుపతి తుడుందె బ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు, పివి టిజి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్,పూర్క బాపూరావు తుడుందెబ్బ ఉమ్మడి జిల్లా అ ధ్యక్షులు,కోవా విజేయ్ కుమర్
తుడుందెబ్బ కుంరం భీం ఆసి ఫాబాద్ జిల్లా అధ్యక్షులు, పెం దోర్ దాదిరావు తుడుందెబ్బ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు,
ఆడ హన్మంతు గొండ్వాన వెల్పే ర్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు, టెకం వశంత్ రావ్ ఆదివాసీ కొలాం సంఘం రాష్ట్ర ఉపాధ్య క్షులు, గోడం రేణుక బాయి తు డుందెబ్బ మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు, పెందోర్ పుష్పారని తుడుందెబ్బ మహి ళా సంఘ జిల్లా ప్రధాన కార్యద ర్శి,మెస్రం మనిక్ రావు తుడుం దెబ్బ జిల్లా ఉపాధ్యక్షులు, గే డం మారుతీ తుడుందెబ్బ ఆదిలాబాద్ ఉపాధ్యక్షులు,కనక ప్రభాకర్ తుడుందెబ్బ ఉ ట్నూర్ డివిజన్ అధ్యక్షులు, సి డాం గంగాధర్ ఆదివాసీసలహా దారులు, రాయి సిడాం ఎత్మా రావు తుడుందెబ్బ నార్నూర్ ఉపా ధ్యక్షులు, పెందోర్ రాజేష్ వర్ జెఎవైఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి, ఆదివాసీ ఉద్యమ నాయకులు తదితరులు పా ల్గొన్నారు.



# లంబాడీల తొలగింపు ఉద్య మానికి ఇది సరి అయిన సమయం

## ఎస్సీ వర్గీకరణ, బీసీ 42 శాతం రిజర్వేషన్ అయింది

## మిగిలింది లంబాడీలతొలగింపే

## ఆదివాసి సంఘాలు ఐక్యంగా రాజకీయాలకు అతీతంగా ఉ ద్యమించాలి

## రౌండ్ టేబుల్ సమావేశం లో తుడుండెబ్బ రాష్ట్ర అధ్యక్షులు డా.అరుణ్ కుమార్

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 9, (ప్రజా జ్యోతి)**ఎస్టీ జాబితా నుంచి లంబాడీ ల ను తొలగించేందుకు ఇదే సరైన సమయం అని, ఆదివా సి గిరిజనులు ఏకమై పోరాటం తీవ్ర తరం చేయాలని ఆదివాసి హక్కుల పోరాట సమితి (తు డుందెబ్బ) రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ అరుణ్ కుమార్ పిలుపు నిచ్చారు. మంగళ వారం ఆది వాసి సంఘాల ఆధ్వర్యంలో ఏటూరు నాగారం లో నిర్వ హించిన సమావేశానికి తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు డా.అ రుణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ రా ష్ట్రంలో సుప్రీంకోర్టు నోటీసుల తర్వాత రాష్ట్ర ప్రభుత్వం లం బాడీలు ఎస్టీలా...? కాదా..? అ నేదానిపై నివేదిక సమర్పించే ఆదివాసి సమాజం ఉద్యమా లు ఉధృతం చేయవలసిన అవసరం ఉందని ప్రతి గూడెం విద్యార్థులు ఉద్యోగులు మహి ళలు ఈ ఉద్యమంలో భాగ స్వామై లంబాడీల తొలగింపు లక్ష్యంగా పోరాటాలు కొనసా గించాలని అన్నారు. గతంలో వారి పోరాటం వల్ల ఎస్సీల వర్గీ కరణ అమలు అయిందని, అ దేవిధంగా బీసీలకు కూడా 42 శాతం రిజర్వేషన్ అమలు చేసే క్రమంలో మిగిలిందని, ఇక ఎస్టీ లే మిగిలారని అన్నారు. కాంగ్రె స్ ప్రభుత్వం రిజర్వేషన్లలో ఎ వరి వాటాలను వారికి అందిం చే కార్యక్రమం చేస్తున్న క్రమం లో అక్రమంగా ఎస్టీ జాబితా లో ఉన్న లంబాడీలు తొలగిం చే విధానంగా ఉద్యమం అవస రం అన్నారు. ఈ పోరాటం శాంతియుత మార్గంలో నిర్వ హించాలని అన్నారు. ఆదివా సి మంత్రి సీతక్క, ఆదివాసి ఎ మ్మెల్యేల కలయికతో ఆదివాసి జాతికి మేలు జరిగేలా ప్రణాళి కలు చేయాలని అన్నారు. లం బాడి ఎమ్మెల్యేలు, ఎంపీలు ఏ కమయ్యారని, అదేవిధంగా ఆ దివాసి ఎమ్మెల్యేలు, ఎంపీలు కూడా ఏకమై లంబాడీల తొల గింపుకు కృషి చేయాలని అ న్నారు. లంబాడీల తొలగింపు కు కృషి చేసే ఆదివాసి ఎమ్మె ల్యేలను మలిధప బంగారు ప ళ్లెంలో పెట్టి గెలిపించుకునే బా ధ్యత ఆదివాసి సంఘాలుగా తాము తీసుకుంటామని సమా వేశం తీర్మానించింది. అందుకే రాష్ట్ర ప్రభుత్వం వాస్తవాలను అక్రమంగా ఎస్టీ జాబితాలో కొ నసాగుతున్న లంబాడాల కుట్ర లను స్పష్టంగా సుప్రీంకోర్టుకు అందించి ఆదివాసీలకు న్యా యం చేసే విధంగా ఆదివాసి ఎమ్మెల్యేలు కృషి చేయాలని విన్నవించారు. ప్రస్తుతం ఆది వాసీలది అస్తిత్వ ప్రమాద స మస్య అని, దీనికోసం రాజకీ య పార్టీల్లో ఉన్న అందరం కలి సి ఐక్యంగా జాతి రక్షణకు కృషి చేయాలని అన్నారు. లంబాడీ ల తొలగింపు కోసం రాజకీ యంగా కృషి చేసే ఆదివాసి ఎ మ్మెల్యేలను కడుపులో పెట్టి కా పాడు కుంటామని అన్నారు.
అలాకాకుండా ఈ డిమాండ్ కు వ్యతిరేకంగా వ్యవహరించిన క్ర మములో రాజకీయంగా ప్రతి ఘటన తప్పదని అన్నారు.లం బాడీల తొలగింపు ఉద్యమం కోసం ఎటువంటి త్యాగాల కైనా సిద్ధంగా ఉన్నామని జాతి రక్షణే ధ్యేయమని అన్నారు. ఆ దివాసి సంఘాలుగా అందరం ఆకు పచ్చ జెండా పేరుతో లం బాడీల తొలగింపు లక్ష్యంగా పనిచేయాలని అన్నారు. ఇప్ప టికే రాష్ట్రంలో లంబాడీలు ఐ క్యమై ర్యాలీలు,ధర్నాలు చేస్తూ తమ పోరాటాన్ని ఉధృతం చే శారని ఆ పంథాన్ని మనం విస్త రించాలని అన్నారు.









# కలెక్టర్ క్యాంపు కార్యాలయం లో ఘణంగా కాళోజీ జయంతి






**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 9, (ప్రజా జ్యోతి)**ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రా జర్షి షా క్యాంపు కార్యాలయం లో మంగళవారం కాళోజీ నా రాయణరావు జయంతి వేడు కలు ఘనంగా జరిగాయి. ప్రజా కవి కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా మం గళవారం క్యాంప్ కార్యాలయం లో కాళోజీ నారాయణరావు చి త్రాటానికి పూలమాల వేసి జి ల్లా కలెక్టర్ రాజర్షి షా ఘణంగా నివాళు లర్పించారు. ఈ కార్య క్రమంలో అదనపు కలెక్టర్ శ్యా మలాదేవి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ సిమెంట్ పరిశ్రమ పై చిగురించిన ఆశలు





## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సం యుక్తంగా పునరుద్ధరణ కు నిర్ణయం

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 9, (ప్రజా జ్యోతి)**ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని సిమెంట్ పరిశ్రమ పై ఎట్టకేలకు కదలిక వచ్చింది. సీసీఐ పరిశ్ర మ ఏర్పాటుకు కావలసిన అనే క వనరులు ఉండడంవల్ల పరి శ్రమను తిరిగి పునరుద్ధరించవ చ్చని అదిలాబాద్ శాసనసభ్యు డు పాయల శంకర్ అన్నారు. పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అధ్యక్షతన సోమవారం సచివాలయంలో జరిగిన స మావేశంలో సీసీఐ పునరుద్ధర ణ పై చర్చ జరిగింది. ఈ సంద ర్భంగా ఆదిలాబాద్ లో సీసీఐ పరిశ్రమ ఏర్పాటు ఆవశ్యకత, ఉపాధి తదితర విషయాలను మంత్రితోపాటు పరిశ్రమల శా ఖ కు సంబంధించిన కేంద్ర, రా ష్ట్ర ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చారు. సచివాలయంలో జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో, తెలంగాణ ము ఖ్య కార్యదర్శి ఎ. రామకృష్ణ రా వు, సీసీఐ సిఎండీ సంజయ్ బంగా, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్, సీనియర్ అధి కారులతో కలిసి ఫ్యాక్టరీ పున రుద్ధరణ ప్రతిపాదనలను పరిశీ లించారు. ఆధునిక యంత్రాం గంతో ప్లాంట్ పునరుద్ధరణకు సుమారు రూ. 2,000 కోట్లు అ వసరమని సీసీఐ యాజమా న్యం తెలిపింది. పునరుద్ధరించ బడిన తర్వాత ఈ ఫ్యాక్టరీలో సుమారు 3,000 మందికి ఉపా ధి లభిస్తుందని వెల్లడించారు. ఆదిలాబాద్ జిల్లా వెనుకబడిన ప్రాంతమని, ఈ ఫ్యాక్టరీ పున రుద్ధరణ ద్వారా విస్తృతమైన లాభాలు కలుగుతాయని మం త్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. ఇంత పెద్ద పరిశ్రమ కేంద్ర ప్రభు త్వ ఆధ్వర్యంలోనే కొనసాగా లని, ప్రైవేటీకరణ లేదా డిస్ ఇన్వెస్ట్‌మెంట్ (అంశాల విక్ర యం) ప్రయత్నాలను రాష్ట్ర ప్రభుత్వం ఖండిస్తుందని స్ప ష్టంగా తెలిపారు. సీసీఐ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలు కోరింద ని, వీటిని త్వరలో సమర్పిస్తా మని ఆయన వివరించారు. ఇ కపోతే, ఈ ప్రాంతంలో 2,000 ఎకరాల మేర ఉన్న ఉన్నత ప్ర మాణాల సున్నపు రాళ్ల (లైమ్ స్టోన్) నిల్వలు ఈ ఫ్యాక్టరీ స్థి రంగా కొనసాగేందుకు బలాన్ని స్తాయని తెలిపారు. ఈ సమా వేశంలో గనులు %ఽ% భూభాగాల ప్రధాన కార్యదర్శి ఎన్. శ్రీధర్, గనుల డైరెక్టర్ వెల్లూరు క్రాంతి, టీజీఐఐసి ఎండీ శశాంక్ టాం డూర్, సీసీఐ ప్లాంట్ జీఎం శర ద్ కుమార్, సీసీఐ రీజినల్ మేనేజర్ ఉమేష్ కుమార్ సిం గ్, మాజీ కేంద్ర మంత్రి వేణుగో పాలచారి పాల్గొని తమ సూచ నలు అందించారు.




# టీపీసీసీ విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్న ఆత్రం సుగు ణక్క





**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 9, (ప్రజా జ్యోతి)**హైదరాబాద్ గాంధీ భవన్‌లో సోమవారం జరిగిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశంలో టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, ఆది లాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క పాల్గొన్నారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన, ఏఐ సీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజ న్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ముఖ్య అతిథులు గా హాజరైన ఈ సమావేశంలో పార్టీ భవిష్యత్ కార్యాచరణ, రానున్న స్థానిక సంస్థల ఎన్నిక లు తదితర విషయాలపై విస్తృ తంగా చర్చించారు. ఈ సంద ర్భంగా ఆదిలాబాద్ పార్లమెం ట్ నియోజకవర్గం పరిధిలోని ఆదిలాబాద్, నిర్మల్, కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాల్లో ప్రభు త్వ పథకాల అమలు తీరు, రా జకీయ పరిస్థితులు, పార్టీ బలో పేతం కోసం తీసుకుంటున్న చర్యలపై సుగుణక్క మాట్లాడారు.

# విద్యుత్ షాక్ తో యువకుడి మృతి



**కడెం, సెప్టెంబర్9 (ప్రజా జ్యోతి):** నిర్మల్ జిల్లా కడెం మండలం కొండుకూర్ గ్రామంలో విషాదం చోటు చేసుకుంది. వ్యవసాయ వరి పొలంలో మిషన్ తో గడ్డి కోస్తుండగా విద్యుత్ షాక్కు గురై ఓ రైతు అక్కడికక్కడే మృతి చెందారు. వివరాల్లోకి వెళితే కడెం మండలం కొండుకూర్ గ్రామానికి చెందిన సంజీవ్ రెడ్డి,అనే రైతుకు చెందిన వరి పొలంలో కూలికి వచ్చి మిషన్ తో గడ్డి కొస్తుండగా విద్యుత్ మోటార్ వద్ద గడ్డి కోస్తున్న క్రమంలో ఐ వోల్టేజ్ విద్యుత్ వైర్ కట్ అయి సంగెం రాజు (37) అనే వ్యక్తి విద్యుత్ షాక్ తో అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సంగెం రాజు,కుటుంబీకులు ఘటన స్థలం వద్ద కన్నీరు మున్నీరయ్యారు. మృతునికి కొడుకు,కూతురు ఉంది, మృతుని భార్య పిర్యాదు కడెం ఎస్సైసాయి కిరణ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# నిలకడగా కడెం ప్రాజెక్టు వరద నీరు



**కడెం,సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి):** కడెం ప్రాజెక్టు ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు ప్రాజెక్టుకు వరద ఉధృతి కొనసాగుతుందని మంగళవారం ప్రాజెక్టు అధికారులు తెలిపారు. ఇన్ ఫ్లోగా ప్రాజెక్టు లోకి 13786 క్యూసెక్కుల వరదనీరు వచ్చి చేరుతుండటంతో ప్రాజెక్టు 2 గేట్లు ఎత్తి అవుట్ ఫ్లోగా 20677 క్యూసెక్కుల నీటిని గోదావరిలోకి అధికారులు వదులుతున్నారు. కడెం ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 700 అడుగులు 4.699 టీఎంసీలు కాగ ప్రస్తుత నీటి మట్టం 698.950 అడుగులు 4.432 టీఎంసీలలో ప్రాజెక్టు నీటి సామర్థ్యం కొనసాగుతుంది. ప్రాజెక్టు పరివాహక ప్రాంత ప్రజలు ప్రవాహ ప్రాంతాలకు వెళ్లకూడదని అధికారులు సూచిస్తున్నారు.

ప్రజాజ్యోతి ఆదిలాబాద్

10 బుధవారం, సెప్టెంబర్ 2025

# ఉద్యమాల ప్రతిధ్వని కాళోజి

...ఘనంగా ప్రజాకవి కాళోజి జయంతి వేడుకలు

... ఏరియా జిఎం రాధాకృష్ణ




**మందమర్రి సెప్టెంబర్ 9 ప్రజా జ్యోతి**
తెలంగాణ ప్రజల ప్రతి ధ్వని గా కాళోజి నిలిచారని మందమర్రి ఏరియా జిఎం రాధాకృష్ణ పేర్కొన్నారు. మంగళవారం
మందమర్రి ఏరియా జి.ఎం కార్యాలయంలో ప కాళోజి నారాయణరావు జయంతివేడుకలను ఘనంగా నిర్వహించారు. ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ, ముఖ్య అతిథిగా హాజరై, కాళోజి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ
కాళోజి తెలంగాణ ప్రజల గొంతుకగా, ఉద్యమాల ప్రతిధ్వనిగా నిలిచారని జి.ఎం పేర్కొన్నారు. ఎల్లప్పుడూ రక్షణతో కూడిన ఉత్పత్తి లక్ష్యాలను చేరుకోవడంలో ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు.జి.ఎం విజయ ప్రసాద్, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, సీ.ఎం.ఓ.ఏ.ఐ అధ్యక్షులు రవి, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ శంకర్, జి.ఎం కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ భాషను కాపాడవలసిన బాధ్యత మన అందరిది

- ప్రిన్సిపాల్ డాక్టర్ పాండురంగ శర్మ
- మంచిర్యాల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల లో తెలంగాణ భాషా దినోత్సవం






**మంచిర్యాల ,9,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ):** తెలంగాణ భాషను కాపాడవలసిన బాధ్యత మన అందరిది అని ప్రిన్సిపల్ డాక్టర్ పాం డురంగ శర్మ అన్నారు . మంచిర్యాల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల లో మంగళవారం తెలంగాణ భాషా దినోత్సవాణ్ని ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమాన్ని తెలుగు శాఖ ఆద్వర్యం లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాండురంగ శర్మ , వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి .అనూష , తెలుగు అధ్యాపక బృందం , ఇతర అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు. తెలంగాణ భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు పోస్టర్ ప్రదర్శన , ఉపన్యాస, పాటల పోటీలు నిర్వహించి, గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేసి వారికి ప్రిన్సిపల్ అభినందనలు తెలిపారు. తెలంగాణ భాష గొప్పతనాన్ని, అందులోని మాధుర్యాన్ని తెలియజేస్తూ , తెలంగాణ భాషను కాపాడవలసిన బాధ్యత మన అందరిదన్న సందేశాన్ని ప్రిన్సిపల్ అందించారు.

# నేడు సింగరేణి సేవా భవన్, ఎస్టిటిపి లో టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్ లో శిక్షణ పొందిన మహిళలకు పరీక్ష

## ఎస్టిటిపి డిజిఎం (పర్సనల్) డి కిరణ్ బాబు



**మంచిర్యాల ,9,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ):** మంచిర్యాల జిల్లా సింగరేణి ఎస్టిటిపి లో సింగరేణి సేవా సమితి ద్వారా టైలరింగ్ అలాగే ఫ్యాషన్ డిజైనింగ్ కోర్సులలో 2024-2025 సంవత్సరానికి శిక్షణ పొందిన మహిళలకు కోర్సుకు సంబంధించిన పరీక్షను నేడు ( 10 న ) సింగరేణి సేవా భవన్, ఎస్టిటిపి లో నిర్వహించడం జరుగుతుందని ఎస్టిటిపి డిజిఎం (పర్సనల్) డి కిరణ్ బాబు మంగళవారం తెలిపారు. ఈ పరీక్షలు ఖాది గ్రామోద్యోగ్ మహా విద్యాలయ వారిచె నిర్వహించబడతాయని తెలిపారు .ఈ అవకాశాన్ని శిక్షణ పొందిన మహిళలు సద్వినియోగం చేసుకొని తద్వారా శిక్షణ తర్ఫీదు సర్టిఫికేట్ ను పొంది స్వయం ఉపాది పొందగలరని వివరించారు .

# కాంగ్రెస్ పార్టీ ఏమి సాధించారని ఈనెల15న కామారెడ్డిలో బీసీల విజయోత్సవ సభ

## బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు నరెడ్ల శ్రీనివాస్



**మంచిర్యాల ,9,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ):**
కాంగ్రెస్ పార్టీ ఏమి సాధించారని బీసీల విజయోత్సవ సభ అని, బీసీల కోసం కాంగ్రెస్ పార్టీ ఏమి సాధించిందని ఈనెల 15 న కామారెడ్డిలో బీసీల విజయోత్సవ సభను ఏర్పాటు చేయాలని నిర్ణయించిందని బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు నరెడ్ల శ్రీనివాస్ ప్రశ్నించారు. మంచిర్యాలలో మంగళవారం అయన మాట్లాడుతూ, గత అసెంబ్లీ ఎన్నికల ముందు కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ ప్రకటించి స్థానిక సంస్థల ఎన్నికల తో పాటు విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ప్రకటించి ఇన్ని రోజులు కాలయాపన చేస్తూ కోర్టుల్లో నిలబడని జీవోలు ఇచ్చి, ఎవరైనా కోర్టుకు వెళితే ఉత్తర్వులు కొట్టి వేయడం ఖాయమని తెలిసి కూడా మరోసారి బీసీలను మోసగించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఎన్నికల్లో మాట ఇచ్చిన ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చట్టబద్ధంగా, రాజ్యాంగబద్ధంగా విద్య, ఉద్యోగాల్లో కల్పించిన తర్వాతనే విజయోత్సవ సభ నిర్వహిస్తే బాగుంటుందని కానీ, బీసీ లను మభ్య పెట్టేందుకు మోసం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ మరోసారి కొత్త డ్రామాలు ఆడుతుందని విమర్శించారు. బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలంటే సుప్రీంకోర్టు విధించిన 50 శాతం సీలింగ్ ప్రకారం పార్లమెంట్లో చట్ట సవరణ చేయవలసి ఉంటుందని కానీ, కాంగ్రెస్ పార్టీ ఆ వైపుగా ప్రయత్నాలు చేయకుండా అఖిలపక్షాన్ని ఏర్పాటు చేయకుండా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేయకుండా రాష్ట్రంలో హడావుడి చేసి జీవోల పేరుతో, పంచాయతీరాజ్ చట్ట సవరణతో ముందుకు వెళ్తే జరిగేది శూన్యమన్నారు . బీసీలను మభ్య పెట్టేందుకు, మోసం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ అమలుకు యోగ్యం
కానీ చర్యలు తీసుకుంటూ బీసీలకు ఏదో మేలు చేసినట్లుగా ప్రచారం చేసుకుంటుందని విమర్శించారు. ఈ సమావేశంలో బీసీ సమాజ్ జిల్లా నాయకులు బొల్లిశెట్టి లక్ష్మణ్,ఎదునూరి రమేష్, మంచర్ల సదానందం, ఆకుతోట పద్మదేవి, బీసీ సమాజ్ సీనియర్ నాయకులు పెద్దపల్లి సూరయ్య, గందే శ్రీ తిరుపతి, గుమ్ముల సుదర్శన, కొండు రాజు, చెవుల సురేష్, బొట్ల లక్ష్మీనారాయణ, పెద్దపల్లి భీమయ్యలు లు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులకు నిధుల కోత విధించిన బిజెపి ప్రభుత్వం.




**జన్నారం,సెప్టెంబర్9(ప్రజాజ్యోతి)** కేంద్రంలోని బిజెపి, మోడీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి నిధుల కోత విధించడం వలన వంద రోజుల పని చేసిన కూలీలకు గత నాలుగు నెలలుగా కూలీ డబ్బులు రావడం లేదని సిపిఎం జిల్లా కార్యదర్శి సంఖ్య రవి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోతలు విధించడం వలన వందరోజుల పని చేసిన కూలీలు ఆందోళన చెందుతున్నారని అన్నారు.అమెరికా ట్రంప్ కు భయపడి మోడీ ప్రభుత్వం అమెరిక నుంచి పత్తి, పాలు,చికెన్,సోయాబీన్ పంటల పైన జీరో సుంకాలు వేయడంతో రాబోయే రోజుల్లో పత్తి,పాలు, చికెన్,సోయాబీన్ భారతదేశం మార్కెట్లోకి రాబోతున్నాయి. దీనివలన భారతదేశ రైతాంగం పండిస్తున్న పంటలను కొనేవాళ్లు లేకుండా పోతారు.రైతాంగం తమ పంటలు అమ్ముడుపోక పెట్టుబడులుకుడా రాకపోవడం మూలంగా దివాలా తీసి ఆత్మహత్యలు చేసుకునే ప్రమాదం ఉన్నాదని అన్నారు. ఇదేనా బిజేపీ మోడీ స్వదేశీ విధానం అంటే ఇదేనా అని ప్రశ్నించారు.రైతాంగం ప్రజలు వ్యవసాయ రంగాన్ని భారతదేశాన్ని కాపాడుకోవడం కోసం బిజెపి మోడీ ప్రభుత్వ విధానాలపై పెట్టిన పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కనికరపు అశోక్,నాయకులు లింగన్న,బుచ్చన్న, దాసండ్లా రాజన్న,అంబటి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

## మంచిర్యాల మున్సిపల్ కార్యాలయం ఆవరణలో కాళోజి నారాయణరావు జయంతి వెడుక



**మంచిర్యాల ,9,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ):** తెలంగాణా భాషను, యాసలోని మాధుర్యాన్ని తన రచనల ద్వారా ఎలుగెత్తి చాటిన ప్రజాకవి కాళోజి నారాయణరావు అని వక్తలు కొనియాడారు . తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం కాళోజి నారాయణరావు జయంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని మంచిర్యాల మున్సిపల్ కార్యాలయం ఆవరణలో మంగళవారం ఆయన చిత్రపటానికి పూలమాలతో ఘనం గా నివాళులు అర్పించారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ కమిషనర్ కే సంపత్ కుమార్, మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజా కవి కాళోజి జయంతి.



**లక్షెట్టిపేట, సెప్టెంబర్9(ప్రజాజ్యోతి):** ప్రజా కవి కాళోజి జీవితం అందరికీ స్ఫూర్తిదా యకమని ఏంపీడీఓ సరోజ అన్నారు. మంగళవారం కాళోజి 111 వ జయంతి సందర్భంగా స్థానిక ఏంపీడీఓ కార్యాల యంలో కాళోజి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ తెలంగాణ యాసలో సామాజిక రచనలు చేసి ప్రజలను చైతన్యపరిచి, సామాజికంగా మేల్కొల్పిన గొప్ప ప్రజా కవి కాళోజి అని కొనియాడారు. కాళోజి సేవలను గుర్తించి ప్రభుత్వం ఆయనను పద్మ విభూషణ్ తో గౌరవించిందన్నారు. కాళోజి జీవితం తెలంగాణ బిడ్డలపై చెరగని ముద్ర వేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓతో పాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ కొమరం భీం ఆసిఫాబాద్ సముఖమునకు




**సెప్టెంబర్ 9 రెబ్బెన ప్రజా జ్యోతి న్యూస్**

విషయం:- రెబ్బెన మండలంలోని రైతులకు యూరియా కొరత ఉన్నందున త్వరీ తగతిన అందించి రైతులను ఆదుకొనుట కొరకు పై విషయం పై తమత విన్నవించునది ఏమనగా రెబ్బెన మండలంలోని అన్ని గ్రామాల రైతులు గత కొన్ని రోజులుగా యూరియా కొరకు రోజు మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద పడికాపులు కాస్తున్నారు, పి, ఏ, సి, ఎస్, సి, ఈ,వో, మండల వ్యవసాయ అధికారుల అలసత్వం ఇష్ట రీతిన పంపిణీ చేయడం మూలన రైతులకు సరిగా యూరియా పంపిణీ జరగా ఉన్న యూరియాను కూడా సరిగ్గా పంపిణీ చేయకపోవడం వలన నిత్యం రైతుల అవస్థలు పడడమే కాక ప్రభుత్వానికి, మీకు చెడ్డ పేరు వస్తుంది ముఖ్యమైన ఈ దశలో యూరియా వేయనిచో వంట సరిగా పండగ పూర్తిగా నాశనం అయ్యే పరిస్థితి ఉన్నది కావున వెంటనే దీనిపై తగు చర్య తీసుకొని త్వరితగతిన రెబ్బెన మండల రైతులకు సరిగా యూరియా సరిగా పంపిణీ జరిగే విధంగా చర్యలు చేపట్టి రైతులకు తగు న్యాయం చేయగలరని మనవి రెబ్బెన మండలం మాజీ ప్రజా ప్రతినిధులు మరియు రైతులు

## అపరిశుభ్ర వాతావరణంలో రాముని చెరువు!





**మంచిర్యాల రూరల్ సెప్టెంబర్09(ప్రజాజ్యోతి)** మంచిర్యాల పట్టణంలోని రాముని చెరువు పార్క్ పరిసరాలు చెత్తాచెదారులతో అపరిశుభ్ర వాతావరణం నెలకొని ఉండడంతో పార్కును సందర్శించడానికి వచ్చే ప్రజలు పార్కు పరిసరాలను రాముని చెరువులోని నీరు సైతం మలినం అయి ఉండడంతో పార్కులో గడపడానికి సుముఖత చూపడం లేదు.లక్షల రూపాయలు వెచ్చించి అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని ప్రగల్బాలు పలుకుతున్న ప్రజాప్రతినిధులు, అధికారులు పార్కును సందర్శించి వారి మనోభావాలను తెలపాలని ప్రజలు కోరుకుంటున్నారు.పార్క్ లో వాకింగ్ చేయడానికి వచ్చే వాకర్లు సైతం వాకింగ్ చేయడానికి కొంతమేరకు ఇబ్బంది పడాల్సిన పరిస్థితి నెలకొందని వారు వాపోతున్నారు.అంతేకాకుండా రాముని చెరువులో బోటింగ్ ఏర్పాటు చేసి సందర్శకులకు అందుబాటులో ఉంచాలని వారి మనోభావాలను తెలుపుతున్నారు.ఇప్పటికైనా కార్పొరేషన్ కమిషనర్ స్పందించి రాముని చెరువులోని మలినాలను తొలగించి, పార్కు పరిసరాలలోని చెత్తాచెదారాలను శుభ్రపరచాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## నిబంధనలకి విరుదంగా నడుస్తున్న బ్రిలియంట్ గ్రామర్ హై స్కూల్ పై చర్యలు తీసుకోవాలి

**విజెఎస్, జాతీయ బీసీ విద్యార్థి సంఘాల నాయకులు**



**మంచిర్యాల ,9,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ):** మంచిర్యాలలోని బ్రిలియంట్ గ్రామర్ హై స్కూల్ పై చట్టపరమైన చర్యలు తీసుకొని సీజ్ చేసి గుర్తింపు రద్దు చేయాలని విజెఎస్, జాతీయ బీసీ విద్యార్థి సంఘాల కోరారు . ఈ మేరకు మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఎంఈఓ సి సి రాకేష్ కు వినతిపత్రం ఇచ్చారు .ఈ సందర్భంగా విజెఎస్, జాతీయ బీసీ విద్యార్థి సంఘాల అధ్యక్షులు బచ్చలి ప్రవీణ్, పూరెళ్ల నితీష్ లు మాట్లాడుతూ, మంచిర్యాల జిల్లా కేంద్రంలోని బ్రిలియంట్ గ్రామర్ హై స్కూల్ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా జీవో ఎంఎస్ నెంబర్ 1 ప్రకారం కనీస సౌకర్యాలు లేకుండా ఫైర్, గ్రౌండు, గ్రిల్స్, వివిధ ఏ ఇతర ఎలాంటి అనుమతులు లేకుండా మెయిన్ రోడ్డుకు ఒక భవనంలో క్రింద షాపులు పైన స్కూల్ ను నిర్వహిస్తున్నారన్నారు . ఇదే స్కూల్ లో టై, బెల్ట్, బుక్స్, యూనిఫామ్ వివిధ స్టేషనరీ సామాన్లు అమ్ముతూ సూపర్ మార్కెట్ లాగా తయారుచేసి విద్యను వ్యాపారం చేస్తూ అర్హత లేని ఉపాధ్యాయులతో విద్యాబోధన చేస్తూ అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని, విద్యార్థులకు ఏదైనా జరగరాని జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని కావున ప్రభుత్వ నిబంధనలను త్రుంగలో తొక్కిన ఆ స్కూల్ ల పై తక్షణమే విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకొని సీజ్ చేసి గుర్తింపు రద్దు చేయాలని కోరారు.

## ప్రజలను చైతన్యపరిచి, సామాజికంగా మేల్కొల్పిన గొప్ప ప్రజాకవి కాళోజి

- రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా
- పోలీస్ కమిషనరేట్ లో ఘనంగా కాళోజి జయంతి వేడుకలు



**మంచిర్యాల ,9,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ):** ప్రజలను చైతన్యపరిచి, సామాజికంగా మేల్కొల్పిన గొప్ప ప్రజాకవి కాళోజి అని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా కొనియాడారు .ప్రజా కవి కాళోజీ 111వ జయంతి ఉత్సవాన్ని (తెలంగాణ తెలుగు భాష దినోత్సవం) రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనరేట్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, తెలంగాణ యాసలో సామాజిక రచనలు చేసి గారు అని ఆయన సేవలను గుర్తించి ప్రభుత్వం పద్మవిభూషణ్ బిరుదు తో గౌరవించిందన్నారు. కాళోజి జీవితం అందరికి స్ఫూర్తిదాయకమని ఆయన సాహిత్యం ఉద్యమ సాధనలో స్ఫూర్తిని నింపిందని, అన్నివేళలా ఆదర్శం అని అన్నారు కాళోజీ కి నివాళులు అర్పించిన వారిలో అడ్మిన్ ఇంచార్జ్ ఏసీపీ శ్రీనివాస్, ఏవో శ్రీనివాస్, ఆర్ఐ లు దామోదర్, శ్రీనివాస్, మల్లేశం, వివిధ వింగ్స్ ఇన్స్ స్పెక్టర్లు, సీపీఓ సూపర్డెంట్లు, సిబ్బంది, ఇతర పోలీస్ సిబ్బంది వున్నారు.

## తెలంగాణ యువతకు ఉపాధి కల్పించడం ప్రభుత్వం ప్రధాన లక్ష్యం

**కార్మిక,గనుల శాఖ మంత్రి డా. వివేక్ వెంకటస్వామి**



మంచిర్యాల ,9,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ): తెలంగాణ యువతకు ఉపాధి కల్పించడం ప్రభుత్వం ప్రధాన లక్ష్యమని కార్మిక,గనుల శాఖ మంత్రి డా. వివేక్ వెంకటస్వామి అన్నారు . టామ్‌కామ్ సంస్థ ద్వారా ప్రత్యేక శిక్షణ ఇచ్చి 18 మంది యువతను కు మంగళవారం పత్రాలను వారికి ఇచ్చారు .ఈ సందర్భంగా మంత్రి మాట్లాడతూ ,ఎరిని జర్మనీ పంపిస్తున్నామని తెలిపారు. టెన్త్, ఇంటర్ చదివిన విద్యార్థులకు కూడా శిక్షణ ఇచ్చి విదేశాల్లో ఉద్యోగావకాశాలు కల్పించడానికి సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు .స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా వేలాది మంది యువతకు భవిష్యత్తు వెలుగులు నింపడమే తమ సంకల్పమని ,స్కాలర్షిప్ ద్వారా జర్మనీ వెళ్తున్న విద్యార్థులకు హృదయపూర్వక శుభాకాంక్షలన్నరు .కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తిగా ఫెయిల్డ్ ప్రాజెక్టు ని పలుమార్లు చెప్పామని, మల్లన్నసాగర్ ఒక పెద్ద కుంభకోణమని, కేటీఆర్ వ్యాఖ్యలు వాస్తవం కాదని స్పష్టం చేశారు. మల్లన్నసాగర్ కు ఎల్లంపల్లి నుంచే నీళ్లు వస్తున్నాయని, కేసీఆర్ ఫార్మ్ హౌస్ కోసమే కొండపోచమ్మ, మల్లన్నసాగర్ కట్టించారని అన్నారు. కమిషన్ల కోసమే ఈ ప్రాజెక్టులు కట్టబడ్డాయని విమర్శించారు.నిన్న సీఎం రేవంత్ రెడ్డి చేసిన భూమి పూజే ఒరిజినల్ ప్రాజెక్టు అని, ఇరిగేషన్ ప్రాజెక్టులపై కేటీఆర్‌కు అసలు అవగాహన లేదని, ఎప్పుడూ ఫారెన్ మ్యాన్‌లా మాట్లాడతారని అన్నారు. పాత ప్రాజెక్టుల ద్వారానే హైదరాబాద్ కు నీళ్లు వస్తున్నాయని స్పష్టం చేశారు.

## కోల్ ఇండియా స్టడీ టూర్ లో భాగంగా....

**మహానది కోల్ ఫీల్డ్స్, సోమలేశ్వరి ఓపెన్ కాస్ట్ గనిని సందర్శించిన సింగరేణి ఏఐటీయూసీ ప్రతినిధి బృందం**






మంచిర్యాల ,9,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ): సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఏఐటీయూసీ ప్రతినిధి బృందాన్ని కోల్ ఇండియా స్టడీ టూర్ కు పంపించడం జరిగింది. దానిలో భాగంగా మంగళవారం మహానది కోల్ ఫీల్డ్ కు సంబంధించిన సమలేశ్వరి ఓపెన్ కాస్ట్ ను వారు సందర్శించారు . ఈ సందర్భంగా స్టడీ టూర్ లోని అంశాలపై సంబంధిత అధికారులను అడగడం, ప్రాక్టికల్ గా మహానది కోల్ ఫీల్డ్స్ లో జరుగుతున్న స్టడీ టూర్ కు సంబంధించిన అంశాలైన 1) బొగ్గు అమ్మకం ధర బొగ్గు ఉత్పత్తికి అయ్యే ఖర్చు 2) బొగ్గు బ్లాక్ ల కొరకు ఏ విధంగా యాక్షన్ లో పాల్గొంటున్నారు. 3) బొగ్గు అమ్ముటకు మార్కెటింగ్ విధానం ఎలా ఉంది. 4) బొగ్గు క్వాలిటీ కొరకు తీసుకుంటున్న జాగ్రత్తలు. 5) మహిళా ఉద్యోగులను ఏఏ స్థలాలలో నియమించుతున్నారు. వారి సంక్షేమానికి తీసుకుంటున్న జాగ్రత్తలు. 5) మాన్ పవర్ ను ఎలా ఉపయోగిస్తున్నారు, యంత్రాలు ఎన్ని గంటలు పనిచేస్తున్నవనే తదితర అన్ని విషయాలపై సంబంధిత అధికారులు సంబంధిత ఉద్యోగులు , యూనియన్లతో ఇంటర్ యాక్ట్ అయ్యి అన్నింటిపై స్టడీ టూర్ లో ఒక మంచి అవగాహనకు రావడం జరిగింది. అందువల్ల ఈ స్టడీ టూర్ కార్మికుల హక్కులకు సౌకర్యాలకు అలాగే సింగరేణి ఉత్పత్తికి, ఉత్పాదకతకు, రక్షణకు అన్నింటికీ కూడా ఉపయోగపడుతుందని ఏఐటీయూసీ ప్రతినిధి బృందం తెలిపారు. ఈ స్టడీ టూర్ లో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి నుంచి కొరిమి రాజ్ కుమార్, జనరల్ సెక్రెటరీ, ముస్కె సమ్మయ్య, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ, బ్రాంచ్ కార్యదర్శులు షేక్ బాజీ సైదా, మూటపలుకుల రమేష్ , రామ్ గోపాల్ లు ఉన్నారు.

# కాలేయానికి సంబంధించిన వ్యాధులు రాకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్త పడాలి

- మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ అనిత
- జిల్లాలో హెల్త్ కేర్ సిబ్బందికి వ్యాక్సినేషన్ కార్యక్రమం







మంచిర్యాల ,9,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ): కాలేయానికి సంబంధించిన వ్యాధులు రాకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్త పడాలని మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ అనిత సూచించారు . మాతా శిశు సంరక్షణ కేంద్రంలో మంగళవారం హెపటైటిస్ బి వాక్సినేషన్ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ అనిత ప్రారంభించి మాట్లాడారు . మంచిర్యాల జిల్లాలో హెల్త్ కేర్ సిబ్బందికి, వైద్యులకు, వైద్య సిబ్బందికి ,పారామెడికల్ సిబ్బందికి, ఆసుపత్రిలో పనిచేస్తున్న సిబ్బంది అందరికీ ఒక వెయ్యి 71 మందికి వ్యాక్సినేషన్ కార్యక్రమంలో ప్రారంభించడం జరిగిందన్నారు .ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని మాట్లాడుతూ, జిల్లాలో వైద్యులు వైద్య సిబ్బందికి సామాజిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బందికి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు, అదే విధంగా 2030 నాటికి ఈ జిల్లాలో " కాలేయాన్ని కాపాడుదాం- హెపటైటిస్ బి దూరం చేద్దాం " అనే నినాదంతో వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని చేస్తున్నట్లు వివరించారు .దీనిని సద్వినియోగం చేసుకోవాలని , దీనివలన ముఖ్యంగా తల్లి బిడ్డల నుంచి వచ్చే ఇమ్యూనిటీ పవర్ , వ్యక్తిగత ప్రొటెక్షన్ లభిస్తుందని, దీని ద్వారా సైడ్ ఎఫెక్ట్స్ ఎలాంటివి ఉండవన్నారు . అన్నం తిన్న తర్వాత తీసుకోవాలని తీసుకున్న తర్వాత అరగంట సేపు వైద్యుల పర్యవేక్షణలో ఉండాలని , ముఖ్యంగా ఎక్కువగా వ్యక్తుల నుంచి రక్తం ద్వారా గాని చెమట ద్వారా గాని వ్యాపించే అవకాశం ఉన్నందున ఆరోగ్య సిబ్బంది ఆరోగ్య కార్యకర్తలు వైద్యులకు సోకే అవకాశం ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వం , కేంద్ర ప్రభుత్వ మల ఆదేశానుసారము జిల్లాలో జిల్లా కలెక్టర్ ఆదేశాను ఈ చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హరిచంద్ర రెడ్డి, డాక్టర్ భీష్మ, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ సుధాకర్ నాయక్, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఏ ప్రసాద్ ,డాక్టర్ అనిల్, డాక్టర్ కృపా బాయ్, ఫిజీషియన్లు, హెడ్ నర్సులు వైద్యులు, వైద్య సిబ్బంది నామదేవ్, వెంకటేశ్వర్లు, సిహెచ్‌ఓలు లింగారెడ్డి, పద్మ, డి పి హెచ్ ఎన్, బుక్క వెంకటేశ్వర్ జిల్లా మాస్ మీడియా అధికారి ఉ పాల్గొన్నారు ఈ వివర్లన్ని ఆన్లైన్ హోటల్లో మధు ప్రోగ్రామ్ ఆఫీసర్ ద్వారా నమోదు చేయబడుతున్నాయని , కావున ఈ ఆస్పత్రుల్లో పని చేస్తున్న సిబ్బంది అందరూ వ్యాక్సినేషన్ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని, విజయవంతం చేయాలని మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ అనిత కోరారు .

# కాంట్రాక్ట్ కార్మికులకు దసరా పండుగను దృష్టిలో పెట్టుకొని సెప్టెంబర్ నెల జీతం ఇవ్వాలి

**యూనియన్ గౌరవ అధ్యక్షులు సుద్దమల్ల హరికృష్ణ ,కార్మికులు**



మంచిర్యాల ,9,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ): మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు పారిశుద్ధ, ఎలక్ట్రిషన్ విభాగంలో పనిచేస్తున్నటువంటి కార్మికులందరికీ దసరా పండుగను దృష్టిలో పెట్టుకొని వారి జీతం సెప్టెంబర్ నెల జీతం ఇవ్వాలని మంచిర్యాల జిల్లా కాంట్రాక్ట్ కార్మిక సంఘం యూనియన్ గౌరవ అధ్యక్షులు సుద్దమల్ల హరికృష్ణ ఆద్వర్యం లో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సంపత్ కుమార్ కు మంగళవారం ఆయన కార్యాలయం లో కలసి వినతి పత్రం ఇచ్చారు. అలాగే 60 సంవత్సరాలు పైబడిన కార్మికుల స్థానంలో వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలని, గత కొన్ని సంవత్సరాల నుంచి ఈ విషయం పై గత కమిషన్ కు పలుమార్లు విన్నవించడం జరిగిందన్నారు .ఈ విషయాన్ని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు సార్ , జిల్లా కలెక్టర్ ల దృష్టికి కూడా తీసుకు వెళ్లడం జరిగిందన్నారు . దీనిపైన ఇప్పటివరకు సమాధానం రానందున 60 సంవత్సరాలు పైబడిన వారు పని చేస్తున్న వారికి పిఎఫ్, ఈఎస్ఐ రికవరీ కావడం లేదని, దానివల్ల రేపు కార్మికునికి ఏదైనా ప్రమాదం జరిగితే పిఎఫ్, ఈఎస్ఐ నుంచి ఇలాంటి బెనిఫిట్స్ పొందులేక పోతున్నారన్నారు . కావున ఇప్పటికైనా ఈనెల 30వ వరకు పేర్లు ఎక్కించగలరని లలీకుంటే తాము అక్టోబర్ 4 నుంచి రిలే నిరాహార దీక్షలు చేపడతామని తెలియ శామన్నారు . అలాగే నస్పూర్ లో పనిచేస్తున్న కార్మికుల పిఎఫ్, ఈఎస్ఐ డబ్బు లను వెంటనే అకౌంట్లో ఓపెన్ చేయాలని , విలీన గ్రామాల కార్మికుల పీఎఫ్ ఈఎస్ఐ అకౌంట్లు ఈ నెలలో ఓపెన్ చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో నస్పూర్ అధ్యక్షులు కొయ్యల వెంకటి ,విలీన గ్రామాల అధ్యక్షులు చిప్పకుర్తి అశోక్, వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శ్యాం కుమార్, మంచిర్యాల్ టౌన్ ఇంచార్జ్ అవునూరి లింగయ్య, చిప్పకుర్తి లింగయ్య ,ఆవుల శ్రీనివాస్ ,కుమారస్వామి, కార్మికులు పాల్గొన్నారు.

# విద్య రంగ అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**మంచిర్యాల ప్రతినిధి సెప్టెంబర్ 9 ప్రజా జ్యోతి:** రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సౌకర్యార్థం సకల సదుపాయాలు కల్పిస్తూ నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని భీమారం మండలం కాజీపల్లి గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థుల హాజరు పట్టిక, మధ్యాహ్న భోజనం నాణ్యత, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్య రంగా అభివృద్ధి దిశగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, ఈ నేపథ్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో సకల సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో నాణ్యమైన, పోషక విలువలు కలిగిన ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. దాంపూర్ గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. నిబంధనల ప్రకారం నిర్దేశిత విస్తీర్ణంలో ఇంటిని నిర్మించుకునేలా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని, బిల్లుల చెల్లింపులు సులభతరం అవుతాయని తెలిపారు. గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. అంగన్వాడి పరిధిలో గర్భిణులు, బాలింతలు, పిల్లల సంక్షేమం కొరకు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టిక ఆహారాన్ని సకాలంలో లబ్ధిదారులకు అందించాలని తెలిపారు. పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ లోపం ఉన్న పిల్లలను గుర్తించి సాధారణ స్థితికి తీసుకొచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామంలో ఆరోగ్య ఉప కేంద్రం ఏర్పాటు కొరకు స్థల పరిశీలన చేసినట్లు తెలిపారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యత, తరగతి గదులు, వంటశాల, వంట సామాగ్రి భద్రపరచు గది, పరిసరాలను పరిశీలించారు. 6వ తరగతి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించి అభ్యాసన సామర్థ్యాలను పరీక్షించారు. కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలలలో సకల సదుపాయాలు కల్పించి విద్య అందించడం జరుగుతుందని, ఈ నేపథ్యంలో విద్యార్థుల సంఖ్య పెంపొందించేందుకు కృషి చేయాలని తెలిపారు. అనంతరం గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల, కస్తూరిబా గాంధీ బాలికలవిద్యాలయాన్ని సందర్శించి విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని, వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పాటించవలసిన జాగ్రత్తలను విద్యార్థులకు వివరించి, వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కల్పించాలని తెలిపారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో నిర్మిస్తున్న ఇంటర్మీడియట్ అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండల కేంద్రంలో కొనసాగుతున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించి పనులను వేగవంతం చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. స్థానిక ప్రజల సౌకర్యార్థం వైద్య సేవలను వేగంగా, మరింత మెరుగ్గా అందించేందుకు ప్రభుత్వం ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి సతీష్ రెడ్డి, సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## తలమల కోలాంగూడ లో వైద్య శిబిరం.



**లక్షెట్టిపేట సెప్టెంబర్ 9(ప్రజాజ్యోతి):** మండలంలోని తలమల గిరిజన గ్రామంలోని ఆదివాసీ కోలాంగూడ లో మంగళవారం వెంకట్రావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించినట్లు వెంకట్రావుపేట వైద్యాధికారి డాక్టర్ సతీష్ కుమార్ తెలిపారు. ఈ వైద్య శిబిరం లో ఇద్దరు జ్వరపీడితులను గుర్తించి వారికి చికిత్స అందించామని అలాగే మరో ఇద్దరిని టీబీ అనుమానితులుగా గుర్తించి నిర్ధారణ కొరకు వారిని లక్షెట్టిపేట సివిల్ ఆసుపత్రికి రెఫర్ చేశామని తెలిపారు. ఈ సందర్భంగా పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పిల్లలకు గర్భిణీలకు ఇచ్చే వ్యాక్సినేషన్ పై వారికి అవగాహన కల్పించి మరో 20 మందికి సాధారణ వైద్య పరీక్షలతో పాటు బీపీ , షుగర్ పరీక్షలు నిర్వహించి వారికి మందులను అందజేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ హెచ్ పి సుమలత , ఏఎన్ఎం మంకుబాయి , పంచాయితీ సెక్రెటరి హరీష్ , హెల్త్ అసిస్టెంట్లు వేణు, గఫూర్, ఇసాక్ అహ్మద్ ఆశావర్కర్ బొజ్జుబాయి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ భాష, యాస, అంతరాత్మ కాళోజీ నారాయణరావు

### జి.ఎం . కో-ఆర్డినేషన్ తాడబోయిన శ్రీనివాస్



**మంచిర్యాల ,9,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ):** ప్రముఖ ప్రజా కవి కాళోజీ నారాయణ రావు నికార్సయిన తెలంగాణ వాదిగా పేరు తెచ్చుకున్నారని, తెలంగాణ భాష, యాసతో పాటు తెలంగాణ అంతరాత్మగా కూడా ఆయన రచనలు నిలిచాయని జనరల్ మేనేజర్ కో-ఆర్డినేషన్ తాడబోయిన శ్రీనివాస్ అన్నారు. కాళోజీ నారాయణరావు చిత్ర పటానికి పోలమాలలు వేసి అందరు నివాళులు అర్పించారు . హైదరాబాద్ సింగరేణి భవన్ లో మంగళవారం జరిగిన కాళోజీ నారాయణ రావు జయంతి కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, అన్యాయాలు, అక్రమాలపైన ఆయన కలం ఝులిపించడమే కాకుండా, ప్రజా పోరాటాలలో పాల్గొన్నారన్నారు . పౌర హక్కుల ఉద్యమంలో ప్రజల పక్షాన నిలబడ్డారన్నారు . తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల అమలు కమిటీ ఛైర్మన్ , సింగరేణి ప్రాతినిధ్య కార్మిక సంఘం సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ మాట్లాడుతూ, కాళోజీ నారాయణరావు పీడిత ప్రజల గొంతుకగా తన రచనలు సాగించారని, ఆయనకు సముచిత గౌరవం కల్పిస్తూ అధికారికంగా వారి జయంతిని ప్రభుత్వం నిర్వహిస్తోందని తెలిపారు . ఈ కార్యక్రమంలో కార్యాలయం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## న్యాయవాదుల రక్షణ చట్టం రావాలి...




**లక్షెట్టిపేటబీ సెప్టెంబర్ 09బీ ( ప్రజా జ్యోతి )** బీ న్యాయవాదుల రక్షణ చట్టం రావాలని పట్టణంలోని న్యాయస్థానం ఆవరణలో మంగళవారం న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన తెలిపారు మేడ్చల్ కోర్టు బార్ అసోసియేషన్ మెంబర్ అయిన న్యాయవాది సురేష్ పై జరిగిన దాడికి నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదులు కోర్టు విధులు బహిష్కరించారు. దాడికి గురైన న్యాయవాదికి సంఘీభావం తెలియజేశారు. న్యాయవాది రక్షణ చట్టం కోసం డిమాండ్ చేస్తూ న్యాయవాదులు నినాదించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొమిరెడ్డి సత్యన్న, జనరల్ సెక్రటరీ ఎస్ ప్రదీప్ కుమార్, ఏ జి పి సత్యం, సీనియర్ న్యాయవాదులు రాజేశ్వరరావు, కారుకూరి సురేందర్, అక్కల శ్రీధర్, గడిగొప్పుల కిరణ్ కుమార్, గాండ్ల సత్యనారాయణ, జి పద్మ, పాల్సన్, రెడ్డి మల్ల ప్రకాశం, మల్లికార్జున్ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

## కాగజ్ నగర్ మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం

- ప్రజల డబ్బుతో కట్టిన పబ్లిక్ టాయిలెట్ వాడుకలో లేకపోవడం
- పేరుకే ప్రజా మరుగుదొడ్లు
- ప్రజలకు ఉపయోగపడని పబ్లిక్ టాయిలెట్స్
- మరుగుదొడ్లని బాగు చేయని మున్సిపల్ అధికారులు
- డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో పబ్లిక్ టాయిలెట్ ముందు నిరసన

**కాగజ్ నగర్ రూరల్: సెప్టెంబర్09 (ప్రజా జ్యోతి)** కాగజ్ నగర్ మున్సిపల్ కేంద్రంలోని సర్ సిల్క్ చౌరస్తా వద్ద లక్షల రూపాయలతో పబ్లిక్ టాయిలెట్స్ ని నిర్మించారు, సంవత్సరం గడవక ముందే మరుగుదొడ్లు మరమ్మత్తులోకి చేరుకున్నాయి, మరమ్మత్తులు చేయడంలో మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు, పబ్లిక్ కోసం నిర్మించిన పబ్లిక్ టాయిలెట్స్ ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండాలి తప్ప నిరుపయోగంగా ఉంటే ఎవరికి ప్రయోజనం సర్ సిల్క్ ఆటో చౌరస్తాలో గల పబ్లిక్ టాయిలెట్ ఉపయోగంలో లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు, వెంటనే మున్సిపల్ అధికారులు స్పందించి ఆ పబ్లిక్ టాయిలెట్లో నీటి సౌకర్యం ఏర్పాటు చేసి మరుగుదొడ్లని మరమ్మతులు చేయించాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ గా డిమాండ్ చేస్తున్నాము లేని పక్షంలో మున్సిపల్ కార్యాలయం వద్ద ఆందోళనలు చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గెడం టీకానంద్, గొడిసెల కార్తీక్ మరియు ప్రజలు ఎస్.కె నిజాం, అబ్దుల్లా, నహీమ్ కమర్ అలీల్, తదితరులు పాల్గొన్నారు..



# ప్రజాకవి కాళోజీ జయంతి ఉత్సవాలు



కాగజ్‌నగర్ రూరల్: సెప్టెంబర్ 09 (ప్రజా జ్యోతి) తెలుగు తల్లి గౌరవం కోసం, తెలంగాణ భాష మాధుర్యాన్ని లోకానికి చాటిన ప్రజాకవి కాళోజీ నారాయణరావు గారి జయంతి ఉత్సవాలు కౌటాల మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో కోట ప్రసాద్ ఆధ్వర్యంలో ఏపీఓ పూర్ణిమ, కార్యదర్శి సాయి కృష్ణ, కార్యాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఎంపీడీవో కోట ప్రసాద్ మాట్లాడుతూ ప్రజల కోసం, భాష కోసం, హక్కుల కోసం పోరాడిన కాళోజీ గారు తెలుగు సాహిత్యంలో చిరస్థాయి స్థానం సంపాదించుకున్నారు. ఆయన రచనలు సామాజిక మార్పుకు మార్గదర్శకాలు అని పేర్కొన్నారు. కాళోజీని స్మరించుకుంటూ ఆయన ఆలోచనలను అనుసరించి సమాజానికి సేవ చేయాలని పిలుపునిచ్చారు.

## ప్రజాబంధు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన



కాగజ్ నగర్ సెప్టెంబర్ 09 ప్రజాబంధు ఫౌండేషన్ ఆధ్వర్యంలో కాగజ్ నగర్ పట్టణంలోని ప్రజాలైఫ్ కేర్ ఆసుపత్రిలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించబడింది ఈ శిబిరంలో 27 మంది రోగులను పరీక్షించగా 9 మందికి ఆపరేషన్ అవసరమని తేలింది వారికి విడతల వారీగా ఆపరేషన్ నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు ప్రతి మంగళవారం కంటి పరీక్షలు నిర్వహించబడతాయని కంటి శుక్లాలు ఉన్నవారు చూపు మందగించిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సిర్పూర్ ఎమ్మెల్యే ప్రజాబంధు ఫౌండేషన్ అధ్యక్షులు డా పాల్వాయి హరీష్ బాబు పిలుపునిచ్చారు

## ఘనంగా కాళోజి జయంతి వేడుక.



మందమర్రి,సెప్టెంబర్ 09(ప్రజాజ్యోతి): ప్రజాకవి కాళోజి నారాయణరావు 111వ జయంతి వేడుకలను మంగళవారం పట్టణ పురపాలక సంఘ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా పట్టణ మున్సిపల్ కమిషనర్ టి. రాజలింగు కాళోజి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ టి.రాజలింగం మాట్లాడుతూ తెలంగాణ యాసలో సామాజిక రచనలు చేసి ప్రజలను చైతన్యపరిచి, సామాజికంగా మేల్కొల్పిన గొప్ప ప్రజాకవి కాళోజి నారాయణ రావు అని అన్నారు. ప్రభుత్వం పద్మవిభూషణ బిరుదుతో గౌరవించిందని కాళోజీ నారాయణ రావు జయంతిని తెలంగాణ తెలుగు భాష దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. కాళోజి జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని, ఆయన సాహిత్యం ఉద్యమ సాధనలో స్ఫూర్తిని నింపిందని, అన్నివేళలా ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం.సుమతి, మేనేజర్ టి.రాజేశ్వరి, రెవెన్యూ అధికారి పి. కృష్ణ ప్రసాద్, టౌన్ ప్లానింగ్ అధికారి ఎం. తిరుపతమ్మ, టౌన్ ప్లానింగ్ బిల్డింగ్ ఓవర్సీర్లు ఎం. మనోజ్ కుమార్, బుక్య రాజ్ కుమార్, ఎ. సాయి నిఖిల్, సీనియర్ అసిస్టెంట్ ఎ. రాణి, జూనియర్ అసిస్టెంట్లు ఈ. వసంత్, ఎస్. పూర్ణచందర్, డేటా ప్రాసెసింగ్ ఉద్యోగి బి. శ్యాంబాబు, సిస్టమ్ మేనేజర్ ఎ. శిరీష్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ఎం. గోపీకృష్ణ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# సింగరేణిలో దసరా పండుగ తేదీని మార్చాలి..

### హెచ్ఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రియాజ్ అహమ్మద్





మంచిర్యాల ,9,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ): సింగరేణిలో దసరా పండుగ తేదీని మార్చాలని మంగళవారం హెచ్ఎంఎస్ యూనియన్ ఆధ్వర్యంలో గనుల వద్ద వినతి పత్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, అక్టోబర్ 2న గాంధీ జయంతి, అదే రోజు దసరా పండుగ కూడా రావడం వల్ల ఒక పి ఎచ్ డి ని సింగరేణి కార్మికులు నష్టపోవడం జరుగుతుందని రియాజ్ అహ్మద్ అన్నారు. కుటుంబ సభ్యులతో, స్నేహితులతో ఆత్మీయులతో విందు, వినోదాలకు ,సాంప్రదాయాలకు ఆటంకం ఏర్పడుతుందన్నారు . వెస్టర్న్ కొల్ ఫీల్డ్ ( డబ్ల్యూ సి ఎల్ ) లో మార్పు చేసిన విధంగా సింగరేణి యాజమాన్యం కూడా దసరా పండుగను, గాంధీ జయంతి నాడు కాకుండా మరొక రోజు మార్చడానికి వెంటనే జారీ చేయాలని కోరారు. ఈ విషయంపై సింగరేణి వ్యాప్తంగా ఉన్న అన్ని గనుల్లో డిపార్ట్మెంట్లో హెచ్ఎంఎస్ యూనియన్ పక్షాన కార్మికులతో కలిసి బెల్లంపల్లి, మందమర్రి, శ్రీరాంపూర్, ఆర్జీ వన్ టూ త్రీ ,కొత్తగూడెం కార్పొరేట్ ఏరియాలో కమిటీ నాయకులు గని మేనేజర్లకు వినతిపత్రం సమర్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కొమురయ్య, కోశాధికారి దుర్గం శ్రీనివాస్, శ్రీధర్ రాకేష్ కుమార్ కార్యకర్తలు కార్మికులు పాల్గొన్నారు.

# అక్రమ మొరం తవ్వకాలు





నిర్మల్ సెప్టెంబర్ 9, ప్రజాజ్యోతినిర్మల్ జిల్లా లక్ష్మణ్ చాంద మండలంలోని పార్ పెల్లి గ్రామ శివారులో అక్రమ మొరం తవ్వకాలు, తరలింపుపై గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. జేసీబీ, రెండు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకొని గ్రామ పంచాయతీ కి తరలించారు.అధికారుల అండతో గుట్టను చెరువుగా మార్చేస్తూ విచ్చలవిడిగా మొరం తవ్వకాలు జరుగుతున్నాయని పలు మార్లు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోవటం లేదని ఇంకా అధికారులే ఇలా చేస్తే మా గోస ఎవ్వరికి చెప్పాలని గ్రామస్థులు వాపోయారు.. తవ్వకాల కారణంగా మేతకు వచ్చిన పశువులు గుంతలో పడి మృత్యువాత పడుతున్నాయని ఆందోళన చెందుతున్నారు. ఉన్నత అధికారులు వచ్చింది వాహనాలను సీజ్ చేసి అక్రమ పట్టాలను రద్దు చేయాలనీ డిమాండ్ చేశారు. సంఘటన స్థలాన్ని మాజీ సర్పంచ్ రాజేందర్, నాయకులు గోవర్ధన్, వీడీసి సభ్యులు తిరుపతి, విద్యాసాగర్, భీమేష్, గ్రామస్తులు సందర్శించారు.

# వెల్గనూరులో ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవం







దండేపల్లి,సెప్టెంబర్ 09(ప్రజాజ్యోతి) మండలం వెలుగనూర్ ఉన్నత పాఠశాలలో మంగళవారం తెలంగాణ భాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.వ ఏందుగా కాలోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పద్యాలు, పాటలు, పొడుపు కథలు, శ్లోకాలు తదితర పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయుడు బి. రాజన్న మాట్లాడుతూ విద్యార్థులు తమ తల్లి లాంటి తెలుగు భాషను మరిచిపోకూడదని మన భాషను కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. ఈ సందర్భంగా తెలుగు భాష ఉపాధ్యాయులు పద్మావతి, రమాదేవి లను శాలువాలతో సత్కరించారు. కార్యక్రమములో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి యోగా పోటీల్లో రామకృష్ణాపూర్ విద్యార్థుల ప్రతిభ




రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 09(ప్రజాజ్యోతి): ఈ నెల 7 న నిర్మల్ దివ్య గార్డెన్ లో జరిగిన రాష్ట్రస్థాయి యోగా, స్పోర్ట్స్ జూనియర్, సబ్ జూనియర్ ఛాంపియన్షిప్ పోటీలలో రామకృష్ణాపూర్ పట్టణానికి చెందిన సమీక్ష ఆర్ట్ అకాడమీ చిన్నారులు ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు సమీక్ష ఆర్ట్స్ అకాడమీ చైర్ పర్సన్ యోగా గురువు, క్లాసికల్ డాన్సర్ ఎర్రవెల్లి మెర్సీ రాణి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అకాడమీ నుండి ఎర్రవెల్లి సమీక్ష, బోర్ల అక్షయ, బోర్ల సాయి, వైష్ణవి ఎంపిక కావడం చిన్నారులు మెడల్స్, సర్టిఫికెట్స్ సాధించడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు. చిన్నారులను పట్టణ ఎస్సై జి రాజశేఖర్ శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# తెలంగాణ వైతాళికుడిగా జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు కాళోజీ

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**మంచిర్యాల ప్రతినిధి సెప్టెంబర్ 9 ప్రజా జ్యోతి:** తెలంగాణ ఉద్యమ ప్రతిధ్వనిగా కాళోజీ నారాయణరావు తెలంగాణ ప్రజలందరికీచిరస్మరణీయులని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవనంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలకు హాజరై కాళోజీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ప్రతి ఉద్యమం ప్రతిధ్వనిగా కాళోజి నారాయణరావు తెలంగాణ ప్రజలందరికీ సుపరిచితులని అన్నారు. తెలంగాణ వైతాళికుడిగా జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడని, తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమమే ఊపిరిగా జీవించాలని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం కాళోజీ జయంతి రోజున తెలంగాణ భాషా దినోత్సవంగా కాళోజి సేవలను భావితరాలకు తెలిసేలా వేడుకలు నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. తెలంగాణలోని ప్రతి గ్రామంలో ఒక గ్రంథాలయం ఉండాలన్నది కాళోజీ ఆకాంక్ష అని, విద్యార్థి దశలోనే నిజాం ఎదిరించి తెలంగాణలో విద్యా వ్యాప్తికి కృషి చేశారని తెలిపారు. తన రచనలతో ప్రజలను చైతన్య పరుస్తూ ఆదర్శంగా నిలిచారని అన్నారు. మహనీయుల ఆశయాలను కొనసాగిస్తూ ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి దిశగా అందరూ సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పురుషోత్తం, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో గుర్తింపు ,ప్రాతినిధ్య సంఘాలు విఫలమయ్యాయి

## సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్, యూనియన్, సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి



**మంచిర్యాల ,9,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ):** గత ఎన్నికల్లో కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు విఫలమయ్యారని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్, సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి విమర్శించారు . శ్రీరాంపూర్ ఎరియాలోని ఆర్ కే – 7 , ఎస్ ఆర్ పి %–% 3 గనుల్లో నిర్వహిచిన మైన్ గేట్ మీటింగ్ లో ఆయన మాట్లాడుతూ, సిఐటియు యూనియన్ గత నాలుగైదు ఏళ్ల నుంచి వివిధ రూపాలలో స్వంత ఇంటి పథకం గురించి యాజమాన్యంపై, గెలిచిన సంఘాలపై ఒత్తిడి చేస్తున్నామని అందులో భాగంగానే 11,12వ తేదీలలో ప్రతి మైన్ మరియు డిపార్ట్మెంట్ ల వద్ద కార్మికుల అభిప్రాయ సేకరణ తెలుసుకోవాలని ఉద్దేశంతో నమూనా బ్యాలెట్ ను నిర్వహిస్తున్నామన్నరు . కార్మికులు వేసే ఓటు వల్ల తమకు మరింత బలం వస్తుందని దీని ద్వారా మేము ప్రభుత్వంపై, యాజమాన్యంపై, గెలిచిన సంఘాలపై, మరింతగా ఒత్తిడి చేస్తామని, అవసరమైతే రానున్న రోజుల్లో అన్ని యూనియన్ లను కలుపుకొని సమ్మెకు కూడా పిలుపునిస్తామన్నారు ఎన్నికలు లేని కొలిండియాలో ఈనెల పి.ఎల్ ఆర్ బోనస్ పై చర్చలు ఉండగా ఎన్నికలు నిర్వహించిన సింగరేణిలో మాత్రం 2024 –25 ఆర్థిక సంవత్సరం ముగిసినప్పటికీ కూడా ఇంతవరకు వాస్తవ లాభాలను ప్రకటించకపోవడం గెలిచిన గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలుగా చెప్పుకొనే నాయకులకు సిగ్గుచేటుగా భావించాలని అన్నారు. వెంటనే వాస్తవ లాభాలు ప్రకటించి, పక్కకు పెట్టిన డబ్బులతో ఏమి చేసారో చెప్పి, 35 శాతం కార్మికుల వాటాను ప్రకటించి పంపిణీ చేయాలన్నారు . ఈ కార్యక్రమంలో బ్రాంచ్ నాయకులు కస్తూరి చంద్రశేఖర్, శ్రీపతి బానేస్, మేల్లం శ్రీధర్, వెంగళ శ్రీనివాస్, శైల శ్రీనివాస్ , ఇతర నాయకులు పాల్గొన్నారు .

# ఘనంగా కాళోజీ నారాయణరావు 111వ జయంతి వేడుకలు



**కాసిపేట సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి)**
కాళోజీ జయంతి వేడుకలను మంగళవారం కాసిపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో ఎంపీడీవో సత్యనారాయణ సింగ్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాళోజీ నారాయణరావు తెలంగాణ ప్రాంతానికి చెందిన ఒక ప్రసిద్ధ ప్రజాకవి మాత్రమే కాకుండా స్వాతంత్ర్య సమరయోధుడని .ఉద్యమకారుడిగా, రాజకీయ కార్యకర్తగా, గొప్ప కవిగా కాళన్నగా పేరు గడించారని కొనియాడారు. తెలంగాణ తొలి దశ ఉద్యమాలకు ప్రతిధ్వనిగా నిలిచిన మహనీయుడు కాళోజీ అని కీర్తించారు. కాళోజీ నారాయణ భాషా సాహిత్యానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమం లో సీనియర్ సహాయకులు లక్ష్మీనారాయణ ఈజీఎస్ ఏపీవో నవీన్ కుమార్ తిరుపతి, జూనియర్ సహాయకులు,శ్రీదేవి,జూనియర్ సహాయకులు,,ఉపాధి హామీ సిబ్బంది, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

# మంచిర్యాల లోని మిమ్స్ డిగ్రీ కాలేజీలో రేపు మినీ జాబ్ మేళా...

## జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ




**మంచిర్యాల ,9,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ):** మంచిర్యాల జిల్లా నిరుద్యోగ యువత కోసం నేడు ( ఆదివారం 11 న ) మినీ జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు మంచిర్యాల జిల్లా ఉపాధి కల్పన అధికారి ఏ. రవికృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాను మంచిర్యాల పట్టణంలోని బెల్లంపల్లి చౌరస్తాలో గల మిమ్స్ డిగ్రీ కాలేజీలో ఉదయం 10:30 కు నిర్వహించడం జరుగుతుందని, ఆసక్తి గల అభ్యర్థులు ఈ జాబ్ మేళాలో భాగస్వాములు కావాలని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ వివరించారు. వివరాలకు ఫోన్ నెంబర్లు.. 9059888389, 7702284181, 9110368501 లను సంప్రదించాలని ఆయన తెలిపారు. హైదరాబాదులోని కంపెనీలో వివిధ రకాల పోస్టులకు మినీ జాబ్ మేళాలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. 40 జూనియర్ ఆఫీసర్ పోస్టులకు పురుష, మహిళ అబ్యర్తులు దరఖాస్తు చేసుకోవచ్చని, ఎమ్మెస్సీ కెమిస్ట్రీలో ( ఆర్గానిక్ అనల్టికల్ ఇనార్గానిక్) అర్హతని, ఫర్ ఆనం 2.8 లక్షల వేతనం తెలిపారు. అదేవిధంగా జూనియర్ కెమిస్ట్ (ట్రైనింగ్ ప్రొడక్షన్) లో 100 ఖాళీలకు పురుషులు మాత్రమే దరఖాస్తు చేసుకోవచ్చని వీరికి కూడా అదే వేతనం వర్తిస్తుందన్నారు. ఇక జూనియర్ ఇంజనీరింగ్ (ట్రేని) ఇంజనీరింగ్ విభాగంలో 60 ఖాళీలకు పురుషులు మాత్రమే అర్హులని, ఐటిఐ లో ఎలక్ట్రీషియన్ పిట్టర్, మెకానిస్ట్, మెకానిక్, డీజిల్– ట్రేడ్ లలో అలాగే డిప్లమా లో మెకానిక్, కెమికల్ ఇంజనీరింగ్ లు అర్హతలని వీరికి కూడా అదే వేతనం వర్తిస్తుందని వివరించారు. నిరుద్యోగ పురుష, మహిళల వయసు 18 నుంచి 25 లోపు మాత్రమే ఉండాలని, జాబ్ మేళాకు హాజరయ్యే అభ్యర్థులు వారికి సంబంధించిన అకాడమిక్ సర్టిఫికెట్లు ఒరిజినల్ తో పాటు జిరాక్స్ కాపీలను కూడా వెంట తెచ్చుకోవాలని ఆయన సూచించారు.

# నేడు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంఛార్జి మంత్రి పర్యటన



**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 9, (ప్రజా జ్యోతి)**తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్, టూ రిజం శాఖ, ఉమ్మడి ఆదిలాబా ద్ జిల్లా ఇంఛార్జి మంత్రి జూ పల్లి కృష్ణా రావు నేడు, రేపు నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించనున్నారు. ఉదయం 6 గంటలకు హైదరాబాద్ నుం డి బయలు దేరి 10 గంటలకు నేరుగా నిర్మల్ జిల్లా బాసర సరస్వతీ దేవి ఆలయం ను సందర్శిస్తారు. అనంతరం అ క్కడే ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల దెబ్బతిన్న ప్రాం తాలలో పర్యటిస్తారు. అనం తరం పలు అభివృద్ధి కార్య క్రమాలను ప్రారంభిస్తారు. అ నంతరం తిబుల్ ఐటీ,ఆర్ జె యుకేటి ని సందర్శించి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తారు.అనంతరం నిర్మ ల్ చేరుకొని అక్కడ వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిం చి సాయంత్రం కలేక్టరేట్ లో ఏ ర్పాటు చేసిన సమీక్ష సమా వే శంలో పాల్గొంటారు.అనంతరం రాత్రి అక్కడే బసచేస్తారు. 11 న ఉదయం ఆదిలాబాద్ జిల్లా బోథ్ అసెంబ్లీ నియోజకవర్గం లో కి చేరుకొని వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి, పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రా రంభిస్తారు. మధ్యాహ్నం ఆది లాబాద్ కు చేరుకుని పెన్ గం గా గెస్ట్ హౌస్ లో కొద్ది సేపు విశ్రాంతి తీసుకుంటారు. అనం తరం ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజక వర్గంలో పలు అభి వృద్ధి కార్యక్రమాలకు ప్రారంభో త్సవం చేస్తారు. అనంతరం సాయంత్రం ఆదిలాబాద్ కలే క్టరేట్ లో నిర్వహించే సమీక్ష సమావేశంలో పాల్గొని వరద నష్టం పై, పలు అభివృద్ధి సంక్షే మ కార్యక్రమాలను సమీక్షిస్తా రు. అనంతరం హైదరాబాద్ కు బయలు దేరి వెళ్తారు.

## రైతులకి యూరియా పంపిణీ చేయాలని రైతులతో కలిసి రాస్తా రోకో చేసిన కాంగ్రెస్ పార్టీ నాయ కులు పున్న రమేష్





**సిర్పూర్ టౌన్: సెప్టెంబర్ 9, ప్రజా జ్యోతి న్యూస్:**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) నియో జకవర్గంలోని కాగజ్నగర్ మండలంలో రైతులకు యూరియా పంపిణీ
చేయాలని రైతులతో కలిసి రాస్తారోకో చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పొన్నం రమేష్ అనంతరం పొన్నం రమేష్ మాట్లాడుతూ! కేంద్ర ప్రభుత్వం రైతులకు యూరియాను పూర్తిస్థాయి లో పంపిణీ చేయని కారణ నంగా మరియు అధికారు లు కృత్రిమ కొరత సృష్టశి స్తున్నారనే ఉద్దేశంతో ఈ రోజున కాగజనగర్ రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జ్ వద్దా రాస్తో రోకో ను రైతుల ఆధ్వర్యం లో నిర్వహించారు. స్పం దించిన ఏఈఓ రామకృష్ణ రెండు రోజులలో సరిపడ యూరియా కాగజనగర్ కు వస్తుందని హామీ ఇవ్వడం తో రైతులు ఈ రాస్తో రోకో ను విరామించుకున్నారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పొన్న రమేష్,మహమ్మద్ ముజమీలుద్దీన్ అహ్మద్ రైతులు, పాల్గొన్నారు.

## అటవీ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల ప్రతినిధి సెప్టెంబర్ 9 ప్రజా జ్యోతి:**జిల్లాలోని అటవీ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో డి.సి.పి. ఎ.భాస్కర్, జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్ సింగ్, బెల్లంపల్లి సబ్-కలెక్టర్ మనోజ్ లతో కలిసి తహశిల్దార్లు, పోలీసు శాఖ అధికారులు, అటవీ రేంజ్ అధికారులతో అటవీ భూముల ఆక్రమణల నిరోధంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అటవీ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పోలీసు, రెవెన్యూ, అటవీ శాఖ అధికారులతో జిల్లా టాస్క్ ఫోర్స్ టీం ఏర్పాటు చేయడం జరిగిందని, అటవీ చట్టాలను ఉల్లంఘించి అటవీ భూముల ఆక్రమణ పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఆక్రమణకు పాల్పడిన వారు ఎవరైనా సహించేది లేదని తెలిపారు. జిల్లాలోని గ్రామాలలో ఆక్రమణ గురైన అటవీ భూమికి సంబంధించి ఆక్రమణకు పాల్పడిన వ్యక్తులకు చట్ట పరంగా నోటీసులు జారీ చేసి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. రెవెన్యూ, అటవీ శాఖల అధికారులు సమన్వయంతో ఆయా గ్రామాలలో ఆక్రమిత వ్యక్తుల సమక్షంలో సమగ్ర విచారణ జరిపి నివేదిక అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, సి.ఐ.లు, జన్నారం తహశిల్దార్ రాజ మనోహర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యాధులు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు పైన పిల్లల్లో అవగాహన కలిపించాలి

### మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ అనిత





**మంచిర్యాల ,9,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ):** వ్యాధులు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు పైన పిల్లల్లో అవగాహన కలిపించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ అనిత సూచించారు .చందనాపూర్ లోని రెసిడెన్షియల్ పాఠశాలను మంగళవారం సందర్శించిన సందర్భంగా డాక్టర్ ఎస్ అనిత మాట్లాడుతూ, అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు . పాఠశాలలో ఏసియన్ స్ప్రే దోమల మందు పిచికారి తర్వాత 16 మంది పిల్లలకు దురద చిన్న చిన్న సమస్యలు రావడం జరిగిందని, తక్షణమే వారందరికీ
జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స చేసి తిరిగి పాఠశాలకు పంపించడం జరిగిందని చేబుతు ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆ పాఠశాలను సందర్శించి పిల్లలందరికీ అవగాహన కలిగించారు కీటక జనిత వ్యాధులు దోమల ద్వారా వచ్చే వ్యాధులు మలేరియా డెంగ్యూ రాకుండా దోమలు కుట్టకుండా చూసుకోవాలని దోమలు నిల్వ నీటిలో పెరుగుతవని కావున పాఠశాల చుట్టూ నీటి నిలువ లేకుండా చేసుకోవాలని , అదేవిధంగా పౌష్టికాహారము తీసుకొనడం, కిచెన్ రూమును శుభ్రంగా ఉంచుకోవడం, తినకముందు చేతులను శుభ్రంగా కడుక్కోవడం, మలవిసర్జన తర్వాత శుభ్రంగా కడుక్కోవడం అదేవిధంగా పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని వ్యక్తిగత పరిశుభ్రత పైన అవగాహన కలిగించారు ఈ కార్యక్రమంలో శ్రీమతి పద్మ డి పి హెచ్, ఎన్ శ్రీమతి ప్రశాంతి డిపి,ఓ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాసిపేట మండలంలోని పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా విద్యాధికారి ఎస్ యాదయ్య





**కాసిపేట సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి)** మంగళవారం కాసిపేట మండలంలోని ముత్యంపల్లి ప్రాథమిక పాఠశాల మోడల్ స్కూల్ వసతి గృహాన్ని మంచిర్యాల జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ యాదయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు మోడల్ స్కూల్ వసతి గృహంలో మధ్యాహ్న భోజన సమయంలో సందర్శించి భోజనం రుచి చూశారు
కొంతమంది విద్యార్థులను హాస్టల్ వివరాలను అడిగి తెలుసుకున్నారు భోజనం మెనూ ప్రకారం పెడుతున్నారా ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ఆరా తీశారు ఈ సందర్భంగా మోడల్ స్కూల్ వసతి గృహ కేర్ టేకర్ కు పలు సూచనలు చేశారు
హాస్టల్ కి
సంబంధించిన ప్రొవిజన్స్ రిజిస్టర్లు రికార్డులను పరిశీలించారు
ఒక ఏ ఎన్ ఎం (%ూచీవీ% )కి పోస్టింగ్ ఇచ్చినప్పటికి జాయిన్ అవ్వకపోవడంతో ఆ పోస్టును త్వరలో ఇంకొకరితో భర్తీ చేస్తామని తెలిపారువిద్యాశాఖ అధికారి వెంట మండల విద్యాధికారి ఎం వెంకటేశ్వర స్వామి ఉన్నారు





# చొప్పరి అక్షిత ఘటన పై ఇంటికి వెళ్లి విచారణ చేపట్టిన బెల్లంపల్లి జడ్జి

**కాసిపేట సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి)**
కాసిపేట మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ ఆవరణలో ఈ నెల 5 వ తేదీన చొప్పరి అక్షిత అనే 1 వ తరగతి చిన్నారిపై కుక్కల దాడి ఘటన నేపథ్యంలో మంగళవారం బెల్లంపల్లి కోర్టు జడ్జి ముకేష్ బాలిక ఇంటికి వెళ్లి విచారణ చేపట్టారు. కుక్కల దాడి ఘటన పై సీరియస్ గా తీసుకున్న అయిన సుమోటో కేసుగా స్వీకరించి మంచిర్యాల జిల్లా కలెక్టర్, మండల పంచాయతీ అధికారి, ముత్యంపల్లి పంచాయతీ కార్యదర్శికి నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు సుమోటో కేసు విషయమై ముత్యంపల్లి లోని చిన్నారి ఇంటికి వెళ్లిన జడ్జి ముకేష్ సంఘటన వివరాలపై స్టేట్‌మెంట్ రికార్డు చేశారు.దాడి విషయమై చిన్నారి అక్షిత, తల్లి తో పాటు స్థానికంగా ఉన్న వారి స్టేట్‌మెంట్ కూడా నమోదు చేశారు. బాలికకు శరీరం, తలకు తీవ్రగాయాలు కాగా బాలిక తల్లి జరిగిన వివరాలను జడ్జికి తెలిపారు. స్థానికులు కూడా కుక్కల బెడద పై జడ్జికి వివరించారు. ముందుగా జడ్జిని చూడగానే గాయాలైన చిన్నారిని చూపిస్తూ తల్లి విలపించిన తీరు అందరినీ కలిచి వేసింది. కుక్కల బెడద, నిర్లక్ష్యం, ప్రజల ప్రాణాలకు ముప్పు కు సంబంధించి అధికారుల నిర్లక్ష్యం కారణంగా సుమోటో కేసు నమోదు చేసినట్లు, మంగళవారం లీగల్ సర్వీసెస్ కమిటీ ముందు హాజరు కావాలని నోటీసులో పేర్కొనగా ఎంపీవో, కార్యదర్శి కోర్టుకు హాజరయ్యారు. సంఘటనపై వివరణ ఇచ్చేందుకు గడువు ఇవ్వాలని కోరడంతో సెప్టెంబర్ 12 వ తేదీ వరకు పూర్తిగా వివరాలతో హాజరు కావాలని తెలిపారు. స్థానికులు స్పందించి చిన్నారి ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం జమ చేసిన రూ.34,000 నగదును స్థానిక యువకులు జడ్జి చేతుల మీదుగా చిన్నారి అక్షిత కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో కాసీపేట ఎస్ఐ ఆంజనేయులు, న్యాయవాదులు దాసారపు రాజన్న, ఔరగాని రాజన్న, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్, ఉపాధ్యాయులు అందె నాగ మల్లయ్య, స్థానికులు ఉన్నారు.



# మాజీ మావోయిస్టు "వరగంటి సూర్యం విప్లవ ప్రస్థానం"



పుస్తకావిష్కరణ లో పాల్గొన్న అత్రం సుగుణక్క






**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 9, (ప్రజా జ్యోతి)** మాజీ మావోయిస్టు వరగంటి సూర్యం 25వ వర్ధంతి కార్యక్ర మాన్ని మంగళవారం నిర్మల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘ భవ నంలో కుటుంబ సభ్యులు, అ మరుల బంధుమిత్రుల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థిగా టీపీసీసీ ఉపాధ్యక్షురా లు, ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క హా జరయ్యారు. కార్యక్రమంలో భాగంగా సూర్యం విప్లవ ప్రస్థా నాన్ని వివరించే పుస్తకాన్ని ఆయన సోదరుడు వరగంటి మురళీధర్ రచించగా, దానిని మాజీ ఎంపీ సోయం బాపూరా వు తో కలిసి ఆత్రం సుగుణక్క ఆవిష్కరించారు.ఈ సందర్భం గా సుగుణక్క మాట్లాడుతూ సూర్యం వంటి విప్లవకారులు సామాజిక మార్పు కోసం తమ జీవితాలను అర్పించారు. వారి త్యాగాలు, ఆలోచనలు యువ తకు ప్రేరణగా నిలుస్తాయి అని అన్నారు. ప్రజాస్వామ్య పద్ధ తుల్లో సమాజంలో మార్పు తీ సుకురావడం మనందరి బాధ్య త అని పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో కుటుంబ సభ్యులు, అమరుల బంధుమిత్రుల కమి టీ నాయకులు, స్థానిక మేధా వులు, పౌర సమాజ ప్రతినిధు లు పాల్గొన్నారు.

# రాస్పల్లిలో పిడుగు పడి ఎద్దు మృతి



**సిర్పూర్ టౌన్: సెప్టెంబర్ 9. ప్రజా జ్యోతి న్యూస్** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)నియో జకవర్గంలోని కాగజ్నగర్ మండలం రాస్పల్లి గ్రామా నికి చెందిన రైతు పెరిక పుల్లయ్యవ్యవసాయ పను లు చేస్తుండగా గ్రామంలో సాయంత్రం కురిసిన మెరు పుల వర్షానికి పిడుగు పడి గ్రామానికి చెందిన పెర్క పుల్లయ్య అనే రైతుకు చెందిన ఎద్దు పిడుగు పాటు కు గురై మృతి చెందింది.

## సిర్పూర్(టి)ఆసిఫాబాద్ కోర్టులలో ఈనెల 13వ తేదీన జాతీయ లోక్ అదాలత్

### రాజీ మార్గమే.రాజ మార్గం కక్షిదారులు సద్వినియోగం చేసుకో వాలి జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్



**సిర్పూర్ టౌన్: సెప్టెంబర్ 9, ప్రజా జ్యోతి న్యూస్:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా జిల్లాలోని సిర్పూర్ (టి),ఆసిఫాబాద్ కోర్టులలో ఈనెల 13వ తేదీన జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ అన్నారు. రాజీమార్గమే రాజ మార్గంతో పరిష్క రించుకోవాలని అన్నారు. వివాదాలు అనేవి పెంచు కోవాలనుకుంటే జీవిత కాలం కొనసాగుతాయి, ఒకవేళ ఇంతటితో కలసి ఉంటామని ఒక నిర్ణయ నికి వస్తే ఇప్పుడే అవి సమసిపోతాయని,రాజీ మార్గమే ద్వారానే పరిష్క రించుకునే వీలుందని అదే రాజమార్గమని జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ అన్నారు. జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా జిల్లాలో వివిధ రకాల రాజీపడదగు కేసులలోని కక్షిదారులకు విజ్ఞప్తి చేస్తూ ఒక ప్రకటనను విడుదల చేసారు. ఉచిత న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 13 వ తేదీన ఆసిఫాబాద్, సిర్పూర్ (టీ) కోర్టులలో "జాతీయ లోక్ అదాలత్" సందర్భంగా కక్షిదారులకు అందుబాటులో ఉంటారని తెలిపారు. మీపై కేసులు ఉంటే వాటిని రాజీ చేసుకొని కోర్టుకు హాజరైనట్లయితే ఆ కేసులను పూర్తిగా క్లోజ్ చేయడం జరుగుతుందని అన్నారు. యాక్సిడెంట్ కేసులు, వ్యక్తుల పై దాడి చేసే కేసులు, చీటింగ్ కేసులు, వివాహ బంధానికి సంబంధించిన కేసులు, చిన్న చిన్న దొంగతనం కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు మరియు ఇతర రాజీ పడదగు కేసులలో ఈ నేషనల్ లోక్ అదాలత్ లో రాజీ చేసుకుని క్లోజ్ చేసుకోవచ్చని ఎస్పీ అన్నారు. కాబట్టి ఈ అవకాశాన్ని కేసులలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోగలరని కోరారు. దీనికోసం ఫిర్యాదు దారుడు మరియు నేరస్తులు అందరూ తమ యొక్క ఆధార్ కార్డు తీసుకుని సంబంధిత కోర్ట్/ప్రదేశంలో హాజరుకావాలని తెలిపారు.ఈ లోక్ అదాల త్ ను వినియోగించు కోవా లనుకునే వారు సంబంధిత పోలీస్ స్టేషన్లలో లేదా కోర్ట్ కానిస్టేబుల్స్ ని సంప్రదిం చాలని అన్నారు.జాతీయ లోక్ అదాలత్ లో జిల్లా వ్యాప్తంగా బాధితులకు మంచి అవకాశం అని, ఇట్టి అవకాశాన్ని సద్వినియో గం చేసుకోవాలని ఎస్పీ కాంతిలాల్ పాటిల్ తెలిపారు.

## పెంచికల్పేట్ కబ్రిస్తాన్ సమీపంలో కుక్కల దాడిలో చుక్కల దుప్పి మృతి



**సిర్పూర్ టౌన్: సెప్టెంబర్ 9 ప్రజా జ్యోతి న్యూస్:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)నియో జకవర్గం లోని పెంచికల్ పేట మండల కేంద్రంలోని కబరస్తాన్ సమీపంలో మంగళవారం ఉదయం చుక్కల దుప్పి పై కుక్కలు దాడి చేశాయని స్థానికులు తెలిపారు.ఎఫ్ఆర్ఓ అనిల్ కుమార్ కు సమాచారం అందించామని అన్నారు. ఎఫ్ ఆర్ ఓ తన సిబ్బంది తో కలిసి దుప్పికి చికిత్స అందిస్తుండగానే మృతి చెందిందని అన్నారు. చుక్కల దుప్పి మృత దేహాన్ని అటవీశాఖ కార్యాలయానికి తరలించి, దహన సంస్కారాలు చేసి నట్లు తెలిపారు.

ప్రజాజ్యోతి ఆదిలాబాద్



# నేడు ఆదిలాబాద్ లో చాకలి ఐలమ్మ వర్ధంతి

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 9, (ప్రజా జ్యోతి)** తెలంగాణ వీరనారి చాకలి ఐ లమ్మ వర్ధంతి కార్యక్రమం ఆ దిలాబాద్ లో అధికారికంగా ని ర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా, వెనుక బడీన తరగ తుల సంక్షేమ శాఖ అధికారి రాజలింగు ఒక సంయుక్త ప్రక టనలో తెలిపారు. తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వము ఆదేశాల మేరకు 10 న ఉ. 10.30 గం. లకు పట్ట ణంలోని రిమ్స్ ఆసు పత్రి ముందర వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహము వద్ద వర్ధం తి కార్యక్రమం జరుపనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, అధికారు లు, బి సి సంఘ నాయకులు, రజక సంఘ నాయకులు, ప్రజ లు హాజరు కావాలని కోరారు.

## ఉత్తమ ఉపాధ్యాయులను అభినందించిన బ్రాహ్మణసంఘం






**నిర్మల్ , సెప్టెంబర్ 9, ప్రజాజ్యోతి** నిర్మల్ జిల్లాలోని సారంగాపూర్, మామడ మండలాలలో ఉపాధ్యాయ దినోత్సవం లో భాగంగా ఉత్తమ విద్యను అందిస్తూ విద్యార్థులను ఉత్తమ మార్గంలో నడిపిస్తున్న ఉత్తమ ఉపాధ్యాయులకు ఈ రోజు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు వారిలో సాదు విజయ్ కుమార్ ,సంతోష్ లను నిర్మల్ బ్రహ్మణ సంఘం అభినందించారు.

ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు అయినా గుణవంత్ రావు మాట్లాడుతూ నిర్మల్ జిల్లాలో వివిధ మండలాల స్థాయిలో గతం లో ఎన్నడు లేని విధంగా మండల స్థాయిలో కూడా ఉత్తమ ఉపాధ్యాయుల సన్మానం జరిగిందని అన్నారు. ఇందులో భాగంగా సారంగాపూర్ మండలం లో విజయ్ కుమార్ మామడ మండలం లో సంతోష్ లాంటి ఉపాధ్యాయులను సన్మాని %శీ%చడం జరిగిందని దీనికి నిర్మల్ బ్రాహ్మణ సంఘం సంతోషం వ్యక్తం చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమం లో గుణవంత్ రావు, విజయ్ కుమార్, కిషోర్, రాఘవేంద్ర, ఆచార్య కళ్యాణ్ మరియు సంఘ సభ్యులు, యూత్ సభ్యులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీకి గుడ్ బాయ్ చెప్పిన సిరికొండ యూత్







- అధికార కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రె స్ పార్టీ యువకులు
- బీఆర్ఎస్ పార్టీ తెలంగాణకు శ్రీరామ రక్ష
- అనిల్ జాదవ్ తోనే బోథ్ ని యోజకవర్గ అభివృద్ధి సాధ్యం




**సిరికొండ, సెప్టెంబర్ 9, (ప్రజా జ్యోతి)** సిరికొండ మండలంలోని నా రాయణ పూర్ గ్రామానికి చెం దిన కాంగ్రెస్ పార్టీ యువకులు అధికార పార్టీకి గూడ్ బాయ్ చెప్పారు. అనంతరం సిరికొండ మాజీ సర్పంచ్ పెంటన్న, ఎక్బా ల్, చందు ల ఆధ్వర్యంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సమ క్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరా రు. పార్టీలో చేరిన యువకుల కు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పార్టీ కండువా కప్పి ఆహ్వానిం చారు. ఈ సందర్భంగా చేరిన యూత్ మాట్లాడుతూ తెలం గాణ రాష్ట్రనికి బీఆర్ఎస్ పార్టీ నే శ్రీరామ రక్ష అని, బోథ్ ని యోజకవర్గం అభివృద్ధి సైతం కేవలం అనిల్ జాదవ్ తోనే సాధ్యమని, గ్రామ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తో కొనసాగి అభివృద్ధి చేసు కుంటామని అన్నారు. ఈ సం దర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాద వ్ మాట్లాడుతూ ఎలాంటి స మయంలో అయిన కష్టం ఉం టే నియోజకవర్గ అన్నగా మా ఇంటి తలుపులు ఎప్పుడు తెరిచే ఉంటాయని అందరం కలిసి నారాయణపూర్ గ్రామా న్ని అభివృద్ధి చేసుకుందామని అన్నారు.

# రోడ్డు ప్రమాదం లో యువకు డు మృతి





**ఇచ్చోడ, సెప్టెంబర్ 9, (ప్రజా జ్యోతి)** మన ఇచ్చోడ యువ కెరటం ఏనుగు నరసింహ రెడ్డి (20) మంగళవారం ఉదయం హైద రాబాద్ నుండి ఇచ్చోడ కు కా రు లో వస్తుండగా నిజామాబా ద్ జిల్లా జాతీయ రహదారిపై ఇందళ వాయి, గన్నారం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం లో మృతి చెందాడు. దీంతో ఇచ్చో డ లో విషాద ఛాయలు అలు ముకున్నాయి. ఇచ్చోడ లో మ ధ్యాహ్నం అశ్రు నయనాల తో అంత్యక్రియలు నిర్వహించా రు.

### అంత్యక్రియలలో పాల్గొన్న బో థ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

ఇచ్చోడ మండల కేంద్రానికి చెందిన ఏనుగు నరసింహా రెడ్డి మంగళవారం ఉదయం తెల్ల వారు జామున ఇందల్ వాయ్ టోల్ ప్లాట్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెంద గా ఆయన అంతిమ యాత్ర ఇచ్చోడ మండల కేంద్రంలోనీ వారి వ్యవసాయ క్షేత్రంలో ని ర్వహించారు. ఈ అంతక్రియ అంతిమ యాత్రలో బోథ్ ఎ మ్మెల్యే అనిల్ జాదవ్ పాల్గొని నివాళ్ళు అర్పించారు.

# ఆరని వెలుగు సూర్యం పుస్తకావిష్కరణ






**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 9 ,( ప్రజాజ్యోతి ).** నిర్మల్ జిల్లా కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగ సంఘ భవనంలో వరగంటి మురలీధర్ రచించిన ఆరని వెలుగు సూర్యం పుస్తకం ఆవిష్కరించబడింది ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క పాల్గొని పుస్తకాన్ని ఆవిష్కరించారు అలాగే మాజీ పార్లమెంటు సభ్యులు సోయం బాపూరావు సూర్యం గురించి మాట్లాడారు అలాగే నిర్మల్ కు చెందిన న్యాయవాది మల్లారెడ్డి పాల్గొని సూర్యం గురించి తనకున్న అనుభవాలను నెమరు వేసుకున్నారు .ఈ కార్యక్రమంలో నిర్మల్ కు చెందిన కవులు మేధావులు రచయితలు కళాకారులు పాల్గొన్నారు

# పిజి సెట్ లో మెరిసిన ఇచ్చోడ వాసి



**ఇచ్చోడ, సెప్టెంబర్ 9, (ప్రజా జ్యోతి)** అదిలాబాద్ జిల్లా, ఇచ్చోడ మండలానికి చెందిన గైక్వాడ్ నాగేశ్ తెలంగాణా పీజీ సెట్ (టిజిపిజిసిఈటి)లో రాష్ట్ర స్థా యిలో 68వ ర్యాంకు సాధించి విశేష కీర్తి పొందాడు. సాధార ణ కుటుంబానికి చెందిన నాగే శ్ తండ్రి గణేష్ ఇచ్చోడ గ్రామ పంచాయతీలో వాటర్ మాన్ గా పనిచేస్తున్నాడు. వీరికి 4 గురు సంతానం. ముగ్గురు అ మ్మాయిలు, ఒక అబ్బాయి. నాగేష్ చివరి సంతానం.నాగేష్ చిన్ననాటి నుండే కష్టాలను ఎ దుర్కొంటూ చదువులో ప్రతిభ కనబరిచాడు. జెడ్పీ ఎస్ ఎస్ ఇచ్చోడలో ప్రాథమిక విద్య పూర్తి చేసిన తరువాత, ఉన్న త విద్యను కొనసాగిస్తూ కాకతీ య విశ్వవిద్యాలయం నుండి పట్ట భద్రుడయ్యాడు. తల్లిదం డ్రుల ఆర్థిక ఇబ్బందులను లె క్క చేయకుండా కఠోర శ్రమ, ప ట్టుదలతో ఈ విజయం సాధిం చడం యువతకు ప్రేరణగా నిలుస్తోంది.నాగేశ్ సాధించిన ఈ విజయం ఇచ్చోడ మండ లానికే కాకుండా మొత్తం జిల్లా గర్వించదగిన ఘనతగా నిలి చింది.